

భక్తి శ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు: కులమతాలకు అతీతంగా ప్రజలు దర్శించుకునే సయ్యద్ హజ్రత్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రీ ఉరుసు ఉత్సవాలు నల్గొండ పట్టణంలో గురువారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వివరాలు.. 16లో



సౌకర్యాలపై ఆరా: స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్ర, జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి గురువారం నల్గొండలోని శిశు గృహను ఆకస్మికంగా సందర్శించారు. శిశువుల ఆరోగ్య పరిస్థితి గురించి నర్సులు, ఆయాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో పిల్లలకు గల సౌకర్యాలను ఆరా తీశారు. వివరాలు.. 7లో

ఈనాడు నల్గొండ


శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పల్లెల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకం నిధులు మంజూరయ్యాయి. వీటితో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనల తయారీలో ఇంజినీరింగ్ అధికారులు నిమగ్నమయ్యారు. దక్కించుకోవడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నేతల మధ్య తీవ్రపోటీ నెలకొంది. నల్గొండ జిల్లాకు రూ.13 కోట్లు, సూర్యాపేట జిల్లాకు రూ.7.65 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాకు రూ.6.20 కోట్లు మంజూరయ్యాయి. పల్లెల్లో మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోంది. వీటిని ఉపాధి హామీ నిధులతో చేపట్టాలని నిర్ణయించింది.

కలెక్టరేట్, న్యూస్‌టుడే:

ఊరూరా ఉపాధి దారి

- సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- ప్రతిపాదనల రూపకల్పనలో అధికారులు
- పనులు దక్కించుకునేందుకు నేతల యత్నాలు



సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకం కింద 90 శాతం నిధులు విడుదల చేస్తారు. మరో 10 శాతం నిధులను సీడీఎఫ్, ఎంపీ, ఎమ్మెల్యేలు కేటాయించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు ఆయా ఎమ్మెల్యేలు నిధులు కేటాయించారు. ఈ పథకం కింద మంజూరైన వెంటనే రోడ్లు ప్రారంభించనున్నారు. ఇందులో 70 శాతం కూలీల వాటా, 30 శాతం సామగ్రి వాటా ఉంటుంది.

నాయకుల కన్ను

గతేడాది అధికార పార్టీ నేతలే పనులు చేపట్టారు. మార్చి చివర్లో హడావుడి చేయటంతో నాణ్యత తేలిపోయింది. గత ఏడాది నిర్మించిన రోడ్లన్నీ ప్రస్తుతం కంకరతేలి అధ్వానంగా మారాయి. ఈ ఏడాది సైతం పనులు చేపట్టడానికి పల్లె నాయకులు ప్రణాళికలు వేస్తున్నారు. అధికారులు అప్రమత్తమై హడావుడి కాకుండా ప్రణాళిక ప్రకారం చేయించాలని పల్లెవాసులు కోరుతున్నారు.

పంచుకుంటున్నారు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.5 లక్షలకు పైగా నిధులతో చేపట్టే పనులకు టెండర్లు పిలవాల్సి ఉంటుంది. కానీ రోడ్లను బిట్లుగా విభజించి నిర్మాణాలు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో పనుల్లో నాణ్యత లోపిస్తోంది. ఒక్క రోడ్డును ముగ్గురు నుంచి నలుగురు గుత్తేదారులుగా మారి చేపట్టడంతో నిర్మాణాలు ఇష్టారీతిన ఉంటున్నాయి. ప్రస్తుతం మంజూరు చేసిన నిధుల కోసం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులకు ప్రతిపాదన రూపొందిస్తున్నారు.

జిల్లా కమిటీ పర్యవేక్షణలో

జిల్లాస్థాయి కమిటీలో పాలనాధికారి ఛైర్మన్, జిల్లా పంచాయతీ ఇంజినీరింగ్ (మిగతా 7లో)

లోపలి పేజీల్లో

పుష్కరం... నిష్ఫలం 3

పిడికెడు బియ్యం.. గుప్పెడు మనసు 8,9

జట్టుకట్టి... నారుపెట్టి 11

కడుపునిండా భోజనం 16

భూ సేకరణం

- గంధమల్ల, బస్వాపూర్ జలాశయాల నిర్మాణంలో జాప్యం
- పరిహారంపై హామీకి నిర్వాసితుల పట్టు
- క్షేత్రస్థాయిలో సర్వేకు అడుగడుగునా అడ్డంకులు

ఈనాడు, నల్గొండ:

తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి నీటిని ఒడిసిపట్టి కరవు పీడిత యాదాద్రి భువనగిరి జిల్లాను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ సర్కారు 15, 16 ప్యాకేజీల్లో భాగంగా గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లను నిర్మించాలని నిర్ణయించింది. వీటితో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ఈ రెండు జలాశయాల నిర్మాణం వల్ల యాదాద్రి జిల్లాతో పాటు నల్గొండలోని కొన్ని ప్రాంతాలు లబ్ధి పొందనున్నాయి. అయితే ఈ జలాశయాలకు కావాల్సిన భూ సేకరణ ఒక అడుగు ముందుకు పది అడుగులు వెనక్కి వెళుతున్నాయి. పునరావాసం చూపించిన తర్వాతే జలాశయాలకు కావాల్సిన భూ సేకరణ చేయాలని నిర్వాసితులు ఆందోళన చేస్తుండటంతో క్షేత్రస్థాయిలో రెవిన్యూ యంత్రాంగానికి అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో రెవిన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో సర్వే కూడా చేయని పరిస్థితి. గతంలో జలాశయాల నిర్మాణానికి ప్రభుత్వం తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణనే నిర్వాసితులు బహిష్కరించారు. మెరుగైన పరిహారం ఇస్తేనే భూ సేకరణ పనులకు సహకరిస్తామని ముంపు గ్రామాల ప్రజలు అధికారులకు బహిరంగంగానే వెల్లడిస్తున్నారు.

సర్వే పనులకు అడ్డంకులు

కాళేశ్వరం ప్రాజెక్టు 15వ ప్యాకేజీ కింద తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మార్చనున్నారు. ప్రస్తుతం ఉన్న 0.3 టీఎంసీల సామర్థ్యం నుంచి 9.7 టీఎంసీలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి రూ. 825 కోట్లను ఖర్చుచేయనున్నారు. ఈ జలాశయం కింద గంధమల్ల, ఇందిరానగర్, వీరారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దాదాపు నాలుగు గ్రామాలు పూర్తిగా ముంపునకు గురికానున్నాయి. అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 3,472 ఎకరాల భూమి ముంపునకు గురవుతుండగా మొదటి దశలో 1,625 ఎకరాలు సర్వే చేయాలని రెవిన్యూ అధికారులు నిర్ణయించారు. ముంపునకు గురవుతున్న 3,472 ఎకరాల్లో 2,843 ఎకరాలు రైతులకు చెందిన పట్టాభూమి. అటవీశాఖకు (మిగతా 7లో)



బస్వాపూర్ జలాశయం (పాతచిత్రం)



సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

రూ.30 లక్షల విలువైన ఆస్తుల క్రయవిక్రయాలపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి పెట్టింది. కొనుగోలుదారులకు ఆ మొత్తం ఎలా వచ్చింది, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారా లేదా అని చూస్తోంది. విక్రేతలు వచ్చిన డబ్బుపై పన్ను చెల్లిస్తున్నారా లేదా అని పరిశీలిస్తోంది. రిజిస్టర్ అయ్యే ప్రతి దస్తావేజును ఐటీ శాఖ అధికారులు ఆన్‌లైన్‌లోనే నేరుగా పరిశీలించే వెసులుబాటు ఉంది.

దస్తావేజులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి

- రూ.30 లక్షలు దాటిన లావాదేవీలపై నజర్
- కొనుగోలుదారుల ఆదాయం వివరాలు ఆరా

భువనగిరి పట్టణం, న్యూస్‌టుడే: స్థిర, చర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లో రూ.30 లక్షల విలువై దాటిన ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగిన పక్షంలో వాటి వివరాలను సేకరిస్తూ పన్ను వసూళ్లను పెంచుకునేందుకు చర్యలు చేపడుతున్నారు. వాస్తవానికి ఈ విధానం ఎప్పటి నుంచో అమలులో ఉంది. కానీ నామ్‌కే వాస్తేగా జరిగేది. దీన్ని కచ్చితంగా అమలు చేయాలని ఐటీ శాఖ నిర్ణయించింది. ఆయా కార్యాలయాల్లో రూ.30 లక్షల విలువ దాటిన లావాదేవీల వివరాలను ఏటా ఆగస్టు చివరి వరకు పంపించాలని సబ్ రిజిస్ట్రార్లను కోరింది. ఆ వివరాలను పంపించని సబ్ రిజిస్ట్రార్లు రోజుకు రూ.100 చొప్పున జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఐటీ చట్టంలోని సెక్షన్‌ను ఉటంకిస్తూ ఐటీ అధికారులు ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

విలువైన ప్రాంతాలు ఇవే..

ఆదాయ పన్ను వసూలుకు ఐటీ శాఖ అధికారులు అన్ని దారులను వెదుకుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిత్యం రిజిస్టర్ అయ్యే దస్తావేజు వివరాలను ఐటీ శాఖ అధికారులు తమకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పాస్‌వర్డ్‌తో నేరుగా తెలుసుకునే వెసులుబాటు ఉంది. అయినా ఐటీ అధికారులు ఏటా రూ.30 లక్షలకు పైబడిన దస్తావేజుల వివరాలను సబ్‌రిజిస్ట్రార్ల ద్వారా అధికారికంగా తెప్పించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని బీబీనగర్, నల్గొండ, మిర్యాలగూడ, చౌటుప్పల్, సూర్యాపేట, యాదగిరిగుట్ట, భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్‌లలో ఏటా అధిక సంఖ్యలో రూ.30 లక్షల విలువైన ఆస్తులు ఎక్కువగా రిజిస్ట్రేషన్ అవుతుంటాయి. కొన్ని ప్రాంతాల్లో సమీపంలోని గ్రామాల ప్రజలు పట్టణాల్లో స్థిరపడటం, మరికొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి (మిగతా 7లో)

పొదుపు సొమ్ము స్వాహా..?


డిండి ఉప తపాలా కార్యాలయం

● డిండి ఉప తపాలా కార్యాలయంలో ఘటన
● ఆర్డీ ఏజెంట్‌పై పోలీసుస్టేషన్లో ఫిర్యాదు

డిండి, న్యూస్‌టుడే: రికరింగ్ డిపాజిట్(ఆర్డీ) సొమ్మును తపాలా కార్యాలయంలో జమ చేస్తానని పలువురు ఖాతాదారుల నగదును ఓ ఏజెంట్ స్వాహా చేసిన ఘటన డిండి మండలకేంద్రంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. డిండిలోని ఉప తపాలా కార్యాలయంలో జూలూరి నరేందర్ ఇరవై ఏళ్లుగా ప్రైవేటు ఏజెంటుగా పని చేస్తున్నాడు. అంతకు ముందు అగ్రిగోల్డ్‌లో ఏజెంటుగా పనిచేశారు. ఆ అనుభవం ఉండటంతో తపాలా కార్యాలయంలో రికరింగ్ డిపాజిట్(ఆర్డీ) చేస్తానంటూ పలువురి నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఖాతాదారులతో నమ్మకంగా ఉండి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించాడు. నేరుగా తపాలా శాఖలో డబ్బు జమ చేసుకోలేని వారు.. నరేందర్ వద్ద పాసుపుస్తకాలు ఉంచి జమ చేయమని డబ్బు ఇచ్చే వారు. ప్రతి నెలా ఇచ్చే నగదును తమ ఖాతాలో జమ అవుతున్నదని ఖాతాదారులు నమ్మారు. రెండ్రోజుల క్రితం ఓ ఖాతాదారుడు తమకు రావాల్సిన ఆర్డీ సొమ్ము కోసం డిండి ఉప తపాలా కార్యాలయానికి వెళ్లాడు. 'ఐదేళ్ల కాలపరిమితి ముగిసింది.. జమ చేసిన సొమ్మును ఇవ్వాలని' ఉప తపాలా అధికారి నర్సింహ కోరారు. దీంతో ఆయన దస్త్రాలను పరిశీలించగా.. రూ.40 వేలు మాత్రమే జమ అయినట్లు ఖాతాదారునికి వివరించారు. తనకు రూ.2లక్షలు రావాల్సి ఉండగా రూ.40 వేలు జమ కావడమేంటని ఐదు రోజుల క్రితం డిండి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న మిగతా ఖాతాదారులు ఆందోళనకు గురయ్యారు. తమ డబ్బు భద్రంగా ఉందో లేదో తెలుసుకునేందుకు గురువారం ఉప తపాలా కార్యాలయానికి వెళ్లి వివరాలు సేకరించారు. ఖాతాదారులు జమచేసిన మొత్తం వారి ఖాతాలో లేదని ఎస్పీఎం నర్సింహ తెలుపడంతో వారు లబోదిబోమన్నారు. రెండ్రోజుల క్రితం నరేందర్ తన ఇంటిని దాదాపు రూ.25 లక్షలకు విక్రయించినట్లు బాధితులకు సమాచారం అందింది. ఈ మేరకు వారంతా ఏజెంట్ జూలూరి నరేందర్‌ను నిలదీశారు. తప్పనిసరిగా డబ్బు చెల్లిస్తానని.. మీ డబ్బులు ఎక్కడికి వెళ్లలేదని వారికి సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. సుమారు 40 మంది ఖాతాదారులకు చెందిన రూ.50 లక్షలను ఏజెంట్ నరేందర్ కాజేసినట్లు తెలుస్తోంది.

నమ్మించి మోసం

జూలూరి నరేందర్ 20 ఏళ్లుగా తపాలా ఏజెంట్‌గా పనిచేస్తూ అధికారులకు నమ్మిన బంటుగా మారాడు. తరచూ ఉప తపాలా కార్యాలయంలో కూర్చొని తన పనులు ముగించుకొని వెళ్లేవాడు. ఏ అధికారి వచ్చినా వారితో నమ్మకస్థుడిగా ఉండేవారు. స్థానికంగా ఉంటున్నాడని అతనికి తపాలా కార్యాలయం తాళంచెవులు అప్పగించేవారు. ఇదే అదనుగా భావించిన నరేందర్ ఖాతాదారుల పాసుపుస్తకాలపై తపాలా కార్యాలయంలోని ముద్రలను తన సమయానికి అనుకూలంగా ముద్రించే వారని తెలిసింది. అధికారుల నిర్లక్ష్యం కొంత తోడుకావడంతో ఖాతాదారుల సొమ్ముకు భద్రత కొరవడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

డిసెంబర్ 4న ఇదే తపాలా కార్యాలయంలో రూ.4.7 లక్షలు చోరీకి గురికావటం గమనార్హం.

విచారణ చేపడుతున్నాం:

వెంకన్న, డివిజన్ తపాలా కార్యాలయ అధికారి

డిండి ఉప తపాలా కార్యాలయంలో జరిగిన ఘటనపై విచారణ నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు ఖాతాదారులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదు. ఏజెంట్ జూలూరి నరేందర్ నమ్మకంగా ఉంటూనే తపాలా శాఖను అపహాస్యం చేశాడు. డబ్బులు ఏజెంట్ కస్టడీలోనే ఉన్నాయి.

తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

● లారీలో ఇరుక్కున్న డ్రైవర్

పెద్దవూర(రూరల్), న్యూస్‌టుడే: పెద్దవూర మండల కేంద్రంలో అతివేగంగా వస్తున్న భారీ వాహనం గ్రామం నడిబొడ్డున అదుపు తప్పి పక్కనున్న ఆటోలు, పండ్ల బండ్లు, మోటార్ బైక్‌లపైకి దూసుకెళ్లింది. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి సాగర్‌వైపు వెళ్తున్న ఇనుపరాడ్ల లోడ్ లారీ పెద్దవూర సెంటర్‌కు రాగానే ఆటో అడ్డువచ్చింది. లారీని ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న ఇనుపరాడ్డు పట్టీలు డ్రైవర్ క్యాబిన్‌లోకి దూసుకువచ్చాయి. అప్పటికే డ్రైవర్ స్టీరింగ్‌పై పడిపోయి క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. బ్రేక్ వేసిన సంఘటన నుంచి 200 మీటర్ల దూరంలో రోడ్డు పక్కన ఉన్న బైక్‌లు, జ్యూస్ బండ్లు, ఆటోలపైకి లారీ దూసుకు వస్తుండటంతో బస్టాప్ వద్ద ఉన్న ప్రజలు, ప్రయాణీకులు భయాందోళనలతో పరుగులు తీశారు. అప్పటికే డ్రైవర్ చేతులు ఊపుతుండటంతో ప్రమాదం కొద్దిమేర తగ్గింది. లారీ అక్కడ ఉన్న పార్టీ జెండా దిమ్మెలను కూలగొట్టి నిలిచిపోయింది. అడుగు దూరంలో హైటెన్షన్ విద్యుత్తు స్తంభం ఉంది. దానికి తగిలినట్లయితే ఘోర ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటన జరగ్గానే స్థానిక యువకులు, పోలీసులు డ్రైవర్‌ను రక్షించేందుకు ప్రయత్నం చేశారు. రెండు జేసీబీలు, భారీ క్రేన్ సహాయంతో ఇనుప పట్టీలను తొలగించి డ్రైవర్ అన్నెపాక జావికుమార్‌ను బయటికి తీశారు. రెండు కాళ్లు విరిగి అపస్మారక స్థితిలో ఉన్న డ్రైవర్‌ను 108లో సాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు.


క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను వెలికితీస్తున్న పోలీసులు, స్థానికులు

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	86–00
రిటైల్	108–00	106–00
డ్రెస్డ్	157–00	154–00
స్కిన్‌లెస్	178–00	180–00

ఆగిఉన్న కారును ఢీకొట్టిన మరో కారు

★ ఎనిమిది మందికి గాయాలు

నకిరేకల్, న్యూస్‌టుడే: హైదరాబాద్ - విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మందికి గాయాలైన సంఘటన నకిరేకల్ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... సికింద్రాబాద్ బోయగూడకు చెందిన జి.ఉమామహేష్ తన కుటుంబంతో ఇన్నోవా వాహనంలో విజయవాడకు వెళుతున్నారు. వాహనం నకిరేకల్ శివారులోని పద్మానగర్ బైపాస్ సమీపంలోకి రాగానే డ్రైవర్ మధు వాహనాన్ని రోడ్డుపై నిలిపి టీ తాగేందుకు వెళ్లాడు. ఇదే సమయంలో వెనుక నుంచి మరో ఇన్నోవా వాహనం అతివేగంతో వచ్చి ఆగిఉన్న ఈ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఉమామహేష్ తన కుటుంబంతో సహా కూర్చుని ఉన్న వాహనం రోడ్డు కిందికి వందమీటర్ల దూరం దూసుకెళ్లి ఒక గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉమమాహేష్, అతని భార్య కిరణ్మయి, ఎస్.ఉషారాణికి గాయాలయ్యాయి. ఉమామహేష్ పిల్లలు సాయిప్రణవి, మహేష్‌లకు స్వల్పగాయాలయ్యాయి. వెనుక నుంచి ఢీకొట్టిన వాహనంలో ప్రయాణిస్తున్న ప్రకాశం జిల్లా యద్దనపూడికి చెందిన శ్యామ్‌సన్, కళావతి, రాంబాబులకు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని నార్కట్‌పల్లి కామినేని వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని నకిరేకల్ సీఐ కె.సుబ్బరామిరెడ్డి వివరించారు.


రహదారిపై ఆగిఉన్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టిన కారు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కేతేపల్లి, న్యూస్‌టుడే: కేతేపల్లిలో 65వ నంబరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటనా వివరాలిలా ఉన్నాయి. కేతేపల్లికి చెందిన జటంగి సౌడయ్య బుధవారం రాత్రి రహదారిని దాటుతుండగా సూర్యాపేట నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన సౌడయ్యను చికిత్స నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సౌడయ్య గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని కేతేపల్లి ఎస్సై రజనీకర్‌రెడ్డి వివరించారు.


సౌడయ్య, మృతదేహం

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

మాడ్గులపల్లి, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాడ్గులపల్లి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కోడూరి గుర్వయ్య(64) పంటల సాగుకు తెచ్చిన పెట్టుబడి తీర్చే మార్గం కన్పించకపోవటంతో, మనస్తాపానికి గురై తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్‌గౌడ్ తెలిపారు.


గుర్వయ్య మృతదేహం

ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతి

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని దోమలపల్లి గ్రామ పరిధి పారెపల్లి గ్రామానికి చెందిన సిరిపంగ మల్లయ్య(30) గురువారం వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్‌తో పొలం దమ్ముచేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఎం.రాము తెలిపారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

విద్యుదాఘాతంతో...

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన దుబ్బాక సతీష్(20) గురువారం ఎస్ఎల్‌బీసీ కాల్వ నుంచి వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు మోటార్‌కు మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఎం.రాము తెలిపారు. మృతుడు జిల్లా కేంద్రంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

★ ఘట్‌కేసర్ అవుటర్‌పై ఘటన.. ఇద్దరికి గాయాలు

ఘట్‌కేసర్(బోడుప్పల్), న్యూస్‌టుడే: ఘట్‌కేసర్ అవుటర్ రింగ్‌రోడ్డుపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఘట్‌కేసర్ పోలీసుల కథనం ప్రకారం.. నల్లగొండ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ భిక్షమయ్య తన కుమార్తె యశస్విని(27), మనవరాలు శాన్వి (7నెలలు)తో కారులో నగరానికి వచ్చారు. భిక్షమయ్య హయత్‌నగర్‌లో దిగిపోయారు. మిగతా ఇద్దరిని తీసుకొని నల్లగొండ రెసిడెన్షియల్ పాఠశాల ఉద్యోగి కారులో జమాలుద్దీన్(40) అవుటర్ రింగ్‌రోడ్డుపై ఉప్పల్ వైపునకు వెళ్తుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ప్రమాదంలో కారు నడుపుతున్న జమాలుద్దీన్ అక్కడికక్కడే మృతిచెందాడు. యశస్విని, శాన్విలకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


జమాలుద్దీన్ మృతదేహం

ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

చిమిర్యాల(సంస్థాన్ నారాయణపురం), న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల సోమయ్య-పుష్పమ్మ దంపతుల రెండో కుమార్తె కీర్తి(17) చౌటుప్పల్ మండల కేంద్రంలోని చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి తన చున్నీతో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కీర్తి కళాశాలలో షీ టీంలో సభ్యురాలిగా ఉండటం గమనార్హం. మృతురాలి వద్ద మరణ వాంగ్మూలం లభ్యమైనట్లు తెలిసింది. అందులో అమ్మా.. నాన్న నన్ను క్షమించడండి, మీకు అన్యాయం చేసి వెళ్తున్నా.. మీ ఆశలన్నీ నెరవేర్చకుండా వెళ్తున్నా.. నాకు ఎప్పటి నుంచో చనిపోవాలని అనిపిస్తుంది. అక్కని, తమ్ముని మంచిగా చూసుకొండీ.. నా మీద నిందలు వేయకండి అంటూ కీర్తి తన మరణ వాగ్మూలంలో రాసింది.


కీర్తి (దాచిన చిత్రం)



అజ్మాపురంఘాట్ నుంచి తరలిస్తున్న పుష్కరసామగ్రి (దాచినచిత్రం)

ఏడాదిన్నర కిందట జరిగిన కృష్ణా పుష్కర క్రతువులో భాగంగా భక్తుల సౌకర్యార్థం పలు మౌలిక వసతులు కల్పించారు. వేడుకలు ముగిసిన తర్వాత వసతులను ఇతర ప్రాంతంలో వినియోగించటంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.కోట్ల విలువైన పైపులు, నీటిశుద్ధి ప్లాంటు లాంటి వసతులను వినియోగించకపోవడంతో వృథాగా ఉంటున్నాయి.

-పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే:

పుష్కరం... నిష్ఫలం

- నిరుపయోగంగా మారిన పుష్కర సామగ్రి
- వినియోగంలోకి తీసుకొస్తే మేలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి 2016 ఆగస్టులో వచ్చిన కృష్ణానది పుష్కరాలకు సకల సౌకర్యాలు కల్పించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తొమ్మిది మండలాల్లో ఏర్పాటు చేసిన 28 పుష్కర ఘాట్లలో రూ. 470 కోట్లతో భక్తులకు అవసరమైన వసతులు కల్పించారు. ఘాట్ల నిర్మాణం, పాతఘాట్ల మరమ్మతులు, వాటి వద్దకు భక్తులు చేరుకునేందుకు వీలుగా రహదారులు, తాగు నీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుద్దీకరణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, సిబ్బంది, భక్తులకు వీలుగా రేకులషెడ్డులు, కంట్రోల్‌రూంలు, వాచ్‌టవర్లు, నీళ్లు చేరని ఘాట్లకు నది నుంచి పైపులైన్లతో జల్లుల స్నానం ఏర్పాటు చేశారు. పన్నెండు రోజుల పాటు భక్తులకు ఉపయోగపడ్డాయి. ఈ క్రతువు అనంతరం అక్కడి వసతులైన నీటిశుద్ధి ప్లాంటు, రేకులషెడ్డులు, నీటిమోటార్లు, నీటిపైపులు, విద్యుత్తు ఉపకరణాలను తొలగించి తిరిగి వాడుకోవాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ ఆదేశాల మేరకు అప్పటి అధికారులు పుష్కరాల అనంతరం తొలగించి ఆయా మండల కేంద్రాలలో రెవెన్యూశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ఆధ్వర్యంలో భద్రపరిచారు. కానీ, ఏడాది గడిచినా ఆ సామగ్రిపూర్తిగా వినియోగించుకోవడంలో అధికారులు విస్మరించారు.



పీఏపల్లి గిరిజన బాలుర వసతిగృహంలో వినియోగానికి నోచుకోని నీటిశుద్ధిప్లాంటు

దేవరకొండ నియోజకవర్గంలోని అజ్మాపురం, పెద్దమునిగల్, కాచరాజుపల్లి ఘాట్లకు కృష్ణానదికి పుష్కర సమయంలో ఆశించిన స్థాయిలో నీరురాలేదు. దీంతో ఆయా ఘాట్లలో జల్లుల స్నానం కోసం ఏర్పాటు చేసిన పైపులైన్లను అధికారులు సక్రమంగా తొలగించకపోవడంతో వాటిలో కొన్ని చోరీకి గురయ్యాయి. పెద్దమునిగల్ వద్ద దేవాలయం ఉండటంతో స్థానిక ఘాట్‌లో ఏర్పాటు చేసిన వసతులు తొలగించలేదు. మిగిలిన అజ్మాపురం, కాచరాజుపల్లి ఘాట్‌ల వద్ద రేకులషెడ్డుల విడిభాగాలు, మరుగుదొడ్ల ఇటుకలు, కొన్ని మోటార్లను సద్వినియోగం చేసుకోకపోవడంతో పదహారు నెలలుగా గోదాములలో వృథాగా పడిఉన్నాయి. పీఏపల్లి మండలం అజ్మాపురం పుష్కరఘాట్‌లో రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధిప్లాంటు గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహానికి అప్పగించారు. ఈ వసతీగృహంలో పోలీసుశాఖ ప్లాంటు ఏర్పాటు చేయడంతో పుష్కర నీటి ప్లాంటు నిరుపయోగంగా మారింది. దీనిని ఇతరులకు అప్పగించాల్సి ఉంది.



పీఏపల్లి కమ్యూనిటీహాల్‌లో వృథాగా మారిన షెడ్డు రేకులు

దామరచర్ల మండలం వాడపల్లిలో ఘాట్‌లవద్ద ఏర్పాటు చేసిన వసతులలో చాలా వరకు వినియోగించటం లేదు. దీంతో లక్షల రూపాయల ప్రజాధనం కాస్త నిరుపయోగంగా మారనుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా సామగ్రిని ఇతర శాఖలకు అప్పగించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అవసరాన్ని బట్టి అందజేసేందుకు సిద్ధం...

–జి.లింగ్యానాయక్, ఆర్డీవో,దేవరకొండ

పుష్కరాల అనంతరం తొలగించిన వస్తువులను అవసరాన్ని బట్టి ఇప్పటికే కొన్నింటిని ఇతర శాఖలకు అప్పగించాం. మిగిలినవీ అవసరముంటే దరఖాస్తు చేసుకున్న శాఖలకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్ఠతకు ఈ–పాస్ విధానం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ కె.వెంకటేశ్వర్‌రావు

మైనంపల్లి(దేవరకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ఠపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని తీసుకువచ్చి అమలు చేస్తున్నట్లు పౌర సరఫరాలశాఖ డిప్యూటీ కమిషనర్ కె.వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం దేవరకొండ మండలం మైనంపల్లి పరిధిలోని హెచ్‌ఆర్‌డీ కళాశాలలో దేవరకొండ డివిజన్ ప్రభుత్వ చౌకధరల దుకాణం డీలర్లకు ఈ-పాస్ యంత్రాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చౌకధరల దుకాణం డీలర్లు శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. ఈ-పాస్ విధానం ద్వారా రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా పేదలకు సక్రమంగా అందే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 25 జిల్లాల్లో డీలర్లకు శిక్షణ ఇచ్చామని, సరఫరా సైతం జరుగుతున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి ఈ-పాస్ విధానం అమల్లోకి వస్తుందన్నారు. డీలర్లు ఎలాంటి అపోహలకు గురికావొద్దని, ఈ విధానం సులభతరంగా ఉంటుందన్నారు. డీలర్లకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పీవోఎస్ యంత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో గుగులోతు లింగ్యానాయక్, పౌర సరఫరాల శాఖ అధికారులు టి.శ్రావణ్, ఉదయ్‌కుమార్, అమీద్‌పాషా, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, రవిశంకర్, కిరణ్మయి, నాగరాజు, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యం: జడ్పీ ఛైర్మన్

వెంకటేశ్వరనగర్ (మాల్), చింతపల్లి, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు జె.హరిలాల్‌నాయక్, ఎంపీటీసీల సంఘం ఫోరం మండల అధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్‌గౌడ్, నెల్వలపల్లి గ్రామ సర్పంచి అంగిరేకుల నాగభూషణం, తెరాస జిల్లా నాయకులు ముచ్చర్ల యాదగిరి, కాసరపు వెంకటయ్య, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, ఎండి.పాష, రియాజ్‌పాష, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మధ్యాహ్న భోజన వసతిని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జడ్పీ ఛైర్మన్ బాలునాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో గల అలుకా జైహింద్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహాయంతో చేపట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని జడ్పీ ఛైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తెరాస జిల్లా నాయకుడు బిల్యానాయక్, డీఐఈవో హన్మంతరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, గోనారెడ్డి, ప్రిన్సిపల్ జానపాటి కృష్ణయ్య, ఎంపీపీ రవినాయక్, జడ్పీటీసీ సభ్యుడు హరినాయక్, తెరాస నాయకులు ముచ్చర్ల యాదగిరి, కాసారపు శ్రీను, వెంకటయ్యగౌడ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న జడ్పీ ఛైర్మన్ బాలునాయక్

సంతలో రాయితీ గొర్రెలు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలి

☛ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: సంతలో రాయితీ గొర్రెలు విక్రయించకుండా మార్కెట్ గుత్తాదారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ సూచించారు. మార్కెట్‌కు చెవిపోగులు ఉన్న గొర్రెలు కాని, గొర్రెల చెవులకు ఉన్న రంధ్రాలున్న గొర్రెలు కాని, చెవికి కోతలు ఉన్న గొర్రెలొస్తే ఆయా గొర్రెలను లబ్ధిదారులకు రాయితీ కింద ఇచ్చిన గొర్రెలుగా గుర్తించాలన్నారు. జిల్లాలో నిర్వహించే అంగడిలకు ఇతర జిల్లాల నుంచి గొర్రెలను తీసుకొచ్చి అమ్ముతూ, వాటి సహకారంతో ప్రభుత్వం అందచేసిన గొర్రెలను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు తమ బోట్లలో ఇతర జిల్లాలకు తరలించకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి బోట్లను ఆధీంలోకి తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ జేడీఏహెచ్ రమేష్, డీపీవో శ్రీకాంత్, డివిజనల్ పంచాయతీ అధికారులు, అంగడి గుత్తేదారులు పాల్గొన్నారు.

ఇంట్రావిలేజ్ పైప్‌లైన్ల ఏర్పాటుకు ఆదేశం

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: మిషన్ భగీరథ ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు, వసతిగృహాలకు, ఆసుపత్రులకు, అంగన్‌వాడీలకు మంచి నీరు అందించే విధంగా ఇంట్రావిలేజ్ పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ తెలిపారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో మిషన్ భగీరథ ఇంట్రావిలేజ్ పనులపై ఆయన సమీక్షించారు. మండలాలలో ఉన్న గ్రామీణ నీటిసరఫరా ఏఈలకు వివరాలను అందచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ సంస్థలకు మిషన్ భగీరథ కింద నీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్‌ఈ మధుబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాపారావు, పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, ఎస్టీ సంక్షేమశాఖాధికారి సరోత్తమ్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖాధికారి లక్ష్మణాచారి, అధికారులు పాల్గొన్నారు.

లూయిస్‌బ్రెయిలీ సేవలు అమోఘం

పానగల్, న్యూస్‌టుడే: లూయిల్‌బ్రెయిలీ అందుల కోసం చేసిన సేవలు అమోఘమైనవని కలెక్టర్ గౌరవ ఉప్పల్ అన్నారు. గురువారం రామగిరిలోని వికలాంగుల వసతి గృహంలో బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల విద్యకోసం లూయిస్‌బ్రెయిలీ లిపిని రూపొందించారని, దీంతో వికలాంగులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వికలాంగుల అభ్యున్నతికి కృషిచేసిన బ్రెయిలీ చిరస్మరణీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్‌వో మాలె శరణ్యారెడ్డి, ఆర్‌జేడీ లలితా కుమారి, డీడీ ఆస్రీత, పీడీ బి.పి పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు. 34



బ్రెయిలీ చిత్రపటానికి జ్యోతి వెలిగిస్తున్న కలెక్టర్

విద్యార్థినులపై ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

దేవరకొండ, న్యూస్‌టుడే: విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించిన ఘటన గురువారం కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు గురువారం 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని చేతులు పట్టుకొని, దుస్తులపై అసభ్యకరంగా ప్రవర్తించారు. ఈ మేరకు విద్యార్థినులు ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో హుటాహుటిన పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ ఉపాధ్యాయుడిని మందలించినట్లు తెలిసింది. ఇటీవల విహారయాత్రకు వెళ్లిన సమయంలోనూ విద్యార్థినులపై ఆ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించగా.. బయటికి రాకుండా ఉపాధ్యాయులు శతవిధాలుగా ప్రయత్నించినట్లు సమాచారం. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అలాంటిదేమీ లేదని, సాధారణ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.

పార్టీ పటిష్ఠతకు ప్రత్యేక ప్రణాళిక

తుంగతుర్తి,న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతుందని పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. గురువారం తుంగతుర్తిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వంపై ప్రజలకు వ్యతిరేకత మొదలైందన్నారు. పాలకులు ప్రజా సంక్షేమాన్ని వదిలి స్వార్థపూరిత ప్రయోజనాలపై దృష్టి సారిస్తున్నారన్నారు. తెరాస ప్రభుత్వ పాలనలో ఇప్పటికే వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని బాధితుల కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కనీసం వారిని పరామర్శించక పోవటం విచారకరమన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారికి అభివృద్ధి మార్గం చూపుతామన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు, ఎల్డీఎమ్మార్ఫీ రాష్ట్ర ఇన్‌ఛార్జి ప్రసాద్, కోకన్వీనర్ కల్పన, రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నర్సయ్య, వడ్డెపల్లి రవి, మడ్డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు

17న స్కీం వర్కర్ల నిరసనలు

మర్రిగూడ, న్యూస్‌టుడే : స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈనెల 17న మర్రిగూడలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య గురువారం మర్రిగూడలో తెలిపారు. వివిధశాఖలలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొంటారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆయన వెంట ఆకుల వెంకట్రాం, యాదయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

7న జిల్లాస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

గట్టుప్పల(చండూరు), న్యూస్‌టుడే : గట్టుప్పల్‌లో బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల7న గ్రామంలో జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకుడు కర్నాటి మల్లేషం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనదలిచిన వారు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నిధులు రూ.2 లక్షలతో గురువారం మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరు నర్సిరెడ్డి, జంగయ్య, శంకరయ్య, దశరథ, యాదయ్య, రాములు, స్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

గుజ్జ : గ్రామంలోని బంగారు నర్సింహకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.16 వేలు, ఎర్ర పాపయ్యకు మంజూరైన రూ.12 వేల చెక్కును గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తెరాస నాయకులు రాచకొండ రాజు, కష్టాల కృష్ణ, బంగారు వెంకటయ్య, ఏర్పుల సైదులు, ఏనుగుల బాబు, నవీన్ పాల్గొన్నారు.

నారాయణపురం : 24 గంటల విద్యుత్తు హర్షించ దగ్గ విషయమని తెరాసవి నాయకుడు చిలువేరు సైదులు తెలిపారు. గురువారం మండలంలోని రైతుల పొలాలను తెరాసవి నాయకులతో కలిసి సందర్శించారు. రైతుల మోటార్లను పరిశీలించి, స్టాటర్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సురేష్, నర్సింహ, శివ, రాజు, రమేష్, యాదగిరి, సత్తయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్, న్యూస్‌టుడే : చౌటుప్పల్‌లోని శ్రీసత్యదేవ అయ్యప్ప దేవాలయంలో గురువారం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఇరుముడి కట్టుకుని గురుస్వామి తూర్పాటి శంకర్, తదితరులు శబరిమల యాత్రకు బయలు దేరారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు మురళి, ఎంఎస్ గౌడ్, ఊడుగు రమేష్, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్, నర్సింహ, సుదర్శన్ పాల్గొన్నారు.

☆ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులపై వివక్ష చూపుతోందని కాంగ్రెస్ వికలాంగుల విభాగం నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి రాజేందర్‌గౌడ్ విమర్శించారు. గురువారం చౌటుప్పల్‌లోని రాజీవ్‌భవన్‌లో జరిగిన వికలాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడ్డం రఘుపతి, దశరథ, ఖయ్యూం, సురేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

☆ ప్రజా సమస్యలపై టీ-మాస్ అధ్యయనం చేస్తోందని సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కల్లూరి మల్లేశం తెలిపారు. చౌటుప్పల్‌లోని మార్కెట్‌యార్డులో గురువారం జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో టీ-మాస్ నాయకులు రొడ్డ అంజయ్య, అవ్వారు గోవర్ధన్, బత్తుల శంకరయ్య, బోయ యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

☆ ఏబీవీపీ రాష్ట్ర 36వ మహాసభలు ఈనెల 19, 20, 21 తేదీల్లో నల్గొండలో జరుగుతాయని ఆ సంఘం జిల్లా కో-కన్వీనర్ బోయిని వంశీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు మహాసభల్లో పాల్గొనాలని, ఏబీవీపీకి మద్దతు తెలపాలని కోరారు.

మునుగోడు, న్యూస్‌టుడే : స్థానిక శ్రీ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆ కళాశాల ఛైర్మన్ కడారి చంద్రయ్య, కరస్పాండెంట్ కొండె శ్రీశైలం, ప్రిన్సిపల్ గుత్తి లింగస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మోక్షం !



చండూరు తాత్కాలిక భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల

☆ రూ.3 కోట్ల నిధులు మంజూరు

☆ తాత్కాలిక భవనం ఉన్నచోటే నూతన నిర్మాణం

చండూరు, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అయిన చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు కానున్నాయి. ఈ మేరకు ఈ నెల 2న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంత్రి కడియం శ్రీహరిని కలిశారు. చండూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవనం ఏర్పాటుకు నిధుల మంజూరు ఆవశ్యకతను వివరించారు. ఇందుకు స్పందించిన మంత్రి నిధుల కేటాయింపు చేయాలంటూ సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు లిఖిత పూర్వక ఆదేశాలను అందజేశారు. దీంతో త్వరలోనే నిధుల మంజూరు జరగనుంది. ఎన్నో ఏళ్లుగా కలగానే ఉండిపోయిన సొంత భవనం ఏర్పాటు కల నిజం కానుంది.

2008 నుంచి తాత్కాలిక భవనంలోనే

చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 2008 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. చండూరును ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంలో తాత్కాలికంగా ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు తాత్కాలిక భవనంలోనే కొనసాగిస్తున్నారు. చాలీచాలని గదులతో విద్యార్థులు చదువులను నెట్టుకొస్తున్నారు. గదుల కొరత మూలంగా అదనపు కోర్సులు అందుబాటులోకి రాలేకపోయాయి. అదనంగా తాత్కాలిక గదుల ఏర్పాటుకు ఇతర అవసరాలకు దాతల సహకారం లభించింది.

ప్రస్తుత స్థానంలోనే నూతన భవనం

నూతన భవనం ఏర్పాటుకు ఐదెకరాల మేర స్థలం కావాల్సి వచ్చింది. ఇద్దరు దాతలు ముందుకు వచ్చినా స్థలాలు అనువుగా లేవని నిరాకరించారు. తాత్కాలిక భవనం ఉన్న చోటే ఎకరంన్నర భూమితో పాటు పక్కనే వివాదాస్పదంలో మరో ఎకరంన్నర భూమి ఉంది. ప్రస్తుతం వివాదం లేని ఎకరంన్నరలో నూతన భవన నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే స్థల సేకరణ దస్త్రం కలెక్టర్‌కు చేరింది. రెవెన్యూ అధికారులు స్థలాన్ని కళాశాలకు కేటాయింపు చేయాల్సి ఉంది.

అదనపు కోర్సులు వస్తాయి

ప్రస్తుతం కళాశాలలో 220 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గదుల కొరత మూలంగా బీఏ, బీకాం, బీఎస్సీ తెలుగు మాధ్యమ కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. సొంత భవనం ఏర్పాటు అయితే అదనంగా ఆంగ్ల మాధ్యమంతోపాటు ఒకేషనల్ వంటి కోర్సులు కూడా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. తెలుగు మాధ్యమం మాత్రమే ఉండటంతో కొన్నేళ్లుగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ వస్తోంది.

స్థల సేకరణకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశాం

డా. రమేష్, ప్రిన్సిపల్

తాత్కాలిక భవనం ఉన్న చోటే నూతన భవనం ఏర్పాటుకు అనువైనది గుర్తించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థల సేకరణకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తయ్యాయి. ఇప్పటికే కలెక్టర్‌ను కలవడం జరిగింది. రెవెన్యూ అధికారులు పరిశీలించి స్థలం డిగ్రీ కళాశాలకు అందజేయాల్సి ఉంది. నూతన భవనం ఏర్పాటుతో మరిన్ని కోర్సులు వస్తాయి.

ఇచ్చిన మాట మేరకు అభివృద్ధి చేస్తాం

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే



ఇచ్చిన మాట మేరకు చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే డిగ్రీ కళాశాలపైన ప్రత్యేక దృష్టిసారించి మౌలిక వసతులను కల్పిస్తున్నాం. భవిష్యత్‌లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలి



కొరటికల్ గ్రామంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం

కొరటికల్(మునుగోడు), న్యూస్‌టుడే : రైతులను అప్పుల ఊబిలో నెట్టి గారడీ మాటలు, మోసపూరిత వాగ్దానాలతో మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో సీపీఐ పార్టీ గ్రామశాఖ సభలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన గ్రామశాఖ కార్యదర్శిగా దయాకర్, సహాయ కార్యదర్శులుగా జనార్దన్, పాలంచి సైదులును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సురిగి చలపతి, మిర్యాల బీరప్ప, పాండు, సురేందర్, కనకయ్య, వెంకట్ పాల్గొన్నారు.

'భగీరథ' పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే



ఎస్‌డబ్ల్యూ.లింగోటం వద్ద నీటిశుద్ధి కేంద్రం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

ఎస్‌డబ్ల్యూ.లింగోటం(నాంపల్లి), న్యూస్‌టుడే : ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మిషన్ భగీరథ' పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎస్‌డబ్ల్యూ.లింగోటం వద్ద నిర్మితమవుతున్న 70 ఎంఎల్‌డీ సామర్థ్యం గల నీటిశుద్ధి కేంద్రం పనులను గురువారం ఆయన పరిశీలించారు. నీటిశుద్ధి కేంద్రంలోని ఫిల్టర్ బెడ్లు, క్లారిఫ్లక్యులేటర్, పంప్‌హౌజ్‌తో పాటు సమీపంలోని గొల్ల కొండ గుట్టపై నిర్మిస్తున్న 500 కేఎల్, 400 కేఎల్ నిల్వ సామర్థ్యంగల జీఎల్‌బీఆర్ ట్యాంకుల పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరోసిస్‌కు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.30 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, డీఈ ఎ.రవి, ఏఈ, ప్రవీణ్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కవిత, సర్పంచులు ఉన్నారు.

ప్రతి గ్రామాన్ని పర్యటించాను

మునుగోడు : గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ఏ ఒక్కరు ప్రజలకు అందుబాటులో లేరని, తాను ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని పర్యటించి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా గురువారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రజలతో మాట్లాడారు. పీఏసీఎస్ ఛైర్మన్ బండ పురుషోత్తంరెడ్డి, కిష్టాపురం సర్పంచి ఆకుల వెంకన్న, భవనం శ్రీనివాస్‌రెడ్డి, రాజు, శంకర్, పర్వతం పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

నాంపల్లి, న్యూస్‌టుడే : సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించి, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. జనమైత్రిలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నాంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు మూఢనమ్మకాలు, మద్యపానం వల్ల కలిగే అనర్థాలు, ర్యాగింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

నాంపల్లి, న్యూస్‌టుడే : నాంపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు కర్నాటి రామలింగం కుమారుడు కర్నాటి శివకుమార్ జ్ఞాపకార్థం ఈ నెల 10 నుంచి నాంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి స్మారక కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. గురువారం కబడ్డీ పోటీల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 9వ తేది సాయంత్రం 4 గంటల వరకు తమ జట్ల పేర్లను నమోదు చేకోవాలన్నారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కర్నాటి జయప్రకాశ్, పూల వెంకటయ్య, పి.వెంకటాచారి, యాదయ్య, చందుయాదవ్, యాదయ్య పాల్గొన్నారు.

యాదయ్య సేవలను మరువద్దు

చౌటుప్పల్, న్యూస్‌టుడే : చౌటుప్పల్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు మాదరి యాదయ్య కాంగ్రెస్ పార్టీకి, రైతులకు ఎంతో సేవ చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య తెలిపారు. గురువారం యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు పాశం సంజయ్‌బాబు, మల్కాపురం నర్సింహ, రశీద్, బీపీ రాములు, ఎన్నం శ్రీనివాస్, బొడిగె నరేందర్, ఎల్లప్ప పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్ ధరల ప్రకారం.. టమాట 10, వంకాయ 20, దొండ 30, ఆలుగడ్డ 20, దోస 25, బెండ 40, గోకర 40, బీర 50, కాకర 40, సొర 10, క్యారెట్ 60, క్యాబేజీ 40, పచ్చిమిర్చి 40, చామగడ్డ 40, కీర 30, చిక్కుడు 40, పొట్లకాయ 40, మునగ 150, బిన్నీస్ 40, కంద 50, క్యాప్సికమ్ 60, బీట్‌రూట్ 30.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి:	హలో
శ్రీనివాస:	ఎంసీఏ

మునుగోడు

ఒప్పంద విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

లక్కారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : ఒప్పంద విద్యుత్తు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం(హెచ్-52) చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు నోముల యాదయ్య గురువారం విద్యుత్తు శాఖ డీఈ మురళీధర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని, కార్మికులకు చెల్లించాల్సిన వీడీఏ, పేడ్ హాలిడేస్‌ను మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఉపాధ్యక్షులు జుట్టు శంకర్, జంగయ్య, ప్రభు, అనిల్, భాస్కర్, బాలరాజు పాల్గొన్నారు.

పరిహారం పెంచాలని ధర్నా

మర్రిగూడ, న్యూస్‌టుడే : మర్రిగూడ మండలం చర్లగూడెం జలాశయం పరిధిలో ముంపు బాధితులు పరిహారం పెంచాలని చేస్తున్న ధర్నా గురువారం రోజుకు 131వ రోజుకు చేరుకుంది. పరిహారం పెంచి తమను ఆదుకోవాలని భూనిర్వాసితులు ప్రభుత్వాన్ని కోరారు. పునరావాస పనులు చేపట్టకుండా తమ ఇళ్ల మధ్య పనులు చేస్తుండటంతో శబ్దాలతో ఇబ్బందికరంగా ఉందని, పునరావాస పరిహారం చెల్లించిన అనంతరమే పనులు చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో కమిటీ సభ్యులు వెంకటయ్య, రామలింగం, కొమరయ్య, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

చండూరు, న్యూస్‌టుడే : పీఆర్టీయూ 2018 కాలమానిని ఎంఈవో రవీందర్, ఆ సంఘం నాయకులు గురువారం చండూరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షకార్యదర్శులు మాదగోని వెంకటేశ్వర్లు, బిక్షం, శ్రీనివాసులు, గోన మోహన్‌రావు, జి.యాదగిరిరెడ్డి, శేఖర్, రవి, రాములు, బుచ్చిరెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సరస్వతి చేతుల మీదుగా పీఆర్టీయూ కాలమానిని, డైరీని ఆవిష్కరించారు. ఏవీ నర్సింహారావు, చలపతిరెడ్డి, నర్సింహానాయక్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అంజాలు, నీలాబాయి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొయ్యలగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో గురువారం వారు పర్యటించి చేనేత కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కురిమిద్దె లింగయ్య, పల్లె శేఖర్‌రెడ్డి, ఎండి ఇమ్రాన్, శంకర్, రవి, శ్రీను, పెద్దసైదులు, నర్సయ్య పాల్గొన్నారు.

వివేకానంద ఆదర్శనీయుడు

చౌటుప్పల్, న్యూస్‌టుడే : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చౌటుప్పల్ సర్పంచి బొంగు లావణ్య కోరారు. పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద జయంతి వారోత్సవాలను ఆమె గురువారం ప్రారంభించారు. ఆయన చిత్రపటం ఎదుట జ్యోతిని వెలిగించి నివాళి అర్పించారు. చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి క్రీడల పోటీలను ప్రారంభించారు. గోశిక బాలనర్సింహ, హరికృష్ణ, శ్రీకాంత్, శివ, విజయ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వాయిళ్లపల్లి(సంస్థాన్ నారాయణపురం), న్యూస్‌టుడే : మండలంలోని వాయిళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సంచార వాహనంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సూరపల్లి పారిజాత, వైద్యురాలు నాస్నీన్, వైద్య సిబ్బంది ప్రేమలత, పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేయాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే : రుసుములను నియంత్రించడానికి నియమించిన తిరుపతిరావు కమిటీ కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దాసోహమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శివరామకృష్ణ విమర్శించారు. చౌటుప్పల్‌లో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. రుసుముల పెంపుతో చదివించలేని పరిస్థితి ఏర్పడిందని ఫీజుల నియంత్రణ చేయడం కోసం కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ప్రతీ యేటా 10శాతం రుసుములు పెంచుకోవచ్చని తిరుపతిరావు కమిటీ నివేదిక ఇవ్వడం విచిత్రంగా ఉందని శివరామకృష్ణ అన్నారు. ఈ నివేదికను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకూడదని కోరారు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షాఏడువేల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అడ్డగోలుగా పైపులైన్ల తవ్వకాలు..!

☛ నిబంధనలను పాటించని గుత్తేదారు సంస్థ


ఇక్కడే గ్రామపంచాయతీ పైపులు పగలడంతో నిలిచిన నీటి సరఫరా

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే

'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది' అన్న సామెత మాదిరిగా మారింది మిషన్ భగీరథ మంచి నీటి పనుల పరిస్థితి. ఇంటింటికీ తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పనులతో చౌటుప్పల్, తంగడపల్లి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. తాగు నీటి సంగతి దేవుడెరుగు కానీ నిత్యం వాడుకునే నీరు కరవైంది. అసంపూర్తి పనులు.. గుత్తేదారు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలు తవ్వకాలు చేపడుతుండటంతో పైపులైన్లు పగిలి కుళాయి నీటి సరఫరా నిలిచిపోయింది. మురుగునీటి కాల్వలు కూలిపోయి ఎక్కడిక్కడే మురుగు నిలిచిపోతోంది. నీటినిల్వతో దుర్వాసన వస్తోందని.. ఇళ్లకు బీటలు వచ్చి తమకు నష్టం వాటిల్లుతోందని బాధితులు వాపోతున్నారు. సుమారు రెండు నెలల నుంచి జరుగుతున్న పనులతో ప్రజలు పడుతున్న బాధలివి.

పరిశీలన


ఇదీ పరిస్థితి..

తంగడపల్లి గ్రామపంచాయతీ వద్ద మిషన్ భగీరథ పనులు ఇరవై రోజుల నుంచి నిలిచిపోయాయి. గ్రామపంచాయతీ సరఫరా చేసే మంచినీటి పైపులైన్లు, మురుగు కాల్వలు దెబ్బతిన్నాయి. పనులను పూర్తి చేయాలని, పగిలిన పైపుల స్థానంలో కొత్త వాటిని వేయాలని కోరినా గుత్తేదారుడు, అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్నిచోట్ల పైపులు వేశాక గుంతలను కూడా సరిగ్గా పూడ్చలేదు. దానిపై నుంచి వాహనాలు వెళ్లినప్పుడు దిగబడి పోతున్నాయి. అసంపూర్తి పనులతో దారిపై మట్టి పేరుకపోతుంది. వాహనాలు వెళ్లినప్పుడు విపరీతమైన దుమ్ము లేస్తోంది. పైపులు వేసి గుంతను పూడ్చాక మట్టిని మొత్తం రోడ్డు నుంచి తీసి నీళ్లు చల్లి అదమడం లేదు. ఫలితంగా దుమ్ములో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనిపించక ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.


చౌటుప్పల్‌లో నిలిచిన మురుగునీరు

ఇంటి గోడలకు బీటలు

– తొర్పునూరి దశరథ, తంగడపల్లి



పైపులైన్ల నిర్మాణం కోసం తవ్వకపు పనులను అడ్డగోలుగా చేపడుతున్నారు. కొత్త పైపులైన్లకు గుంతలు తీస్తే పాత పైపులు పగులుతున్నాయి. పది రోజులకు పైగా నీరు రావడం లేదు. మురుగు కాల్వలు ధ్వంసమై అక్కడే మురుగు పేరుకపోతుంది. మా ఇంటికి ఆనుకొని నీరు నిల్వ ఉండటంతో ఇంటి గోడలు కుంగిపోతున్నాయి. అధికారులు, గుత్తేదారునికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

వారి నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

– ముటుకుల్లోజు దయాకరాచారి, సర్పంచి, తంగడపల్లి



గుత్తేదారుడు, అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పంచాయతీ నీటి పైపు లైన్లు పగిలాయని, మురుగు కాల్వలు కూలిపోయాయని పనులను సత్వరమే పూర్తి చేయాలని మిషన్‌భగీరథ అధికారులకు, గుత్తేదారుని దృష్టికి తీసుకెళ్లాను. అధికారులు రేపు, మాపు అని కాలయాపన చేస్తున్నారు. ఉప గుత్తేదారుడు తన సంస్థ నుంచి బిల్లు రాలేదని పనులను నిలిపివేశాడు. ముందుచూపు లేకుండా పనులను చేసి అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలకు నష్టం కలుగుతుంది.

త్వరలో పూర్తి చేస్తాం

– సాయిబాబ, ఏఈ, మిషన్ భగీరథ

ఈ సమస్యను తంగడపల్లి సర్పంచి దయాకరాచారి నా దృష్టికి తీసుకొచ్చారు. పనులు నిలిచిపోయిన చోట గుత్తేదారునితో త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తా. రహదారిపై దుమ్ము లేవకుండా, ప్రయాణికులకు, గ్రామస్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి


పీపల్‌పహాడ్‌లో మాట్లాడుతున్న ఏవో అనురాధ

పీపల్‌పహాడ్(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రభుత్వం వ్యవసాయరంగానికి అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి అనురాధ తెలిపారు. మండలంలోని పీపల్‌పహాడ్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన(పీఎంకేఎస్‌వై) కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పేర్కొలేషన్ ట్యాంక్స్, ఫామ్ పౌండ్స్, వాటర్ లిఫ్టింగ్ పరికరాల గురించి రైతులకు ఏవో వివరించారు. సర్పంచి కె.మంతినాయక్, తాళ్ల యాదగిరిగౌడ్, కొండ యాదగిరి, రామలింగం, ఏఈవో పి.వెంకటేశం పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్

మునుగోడు, న్యూస్‌టుడే : కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకునేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు జాజుల అంజయ్యగౌడ్, అభ్యర్థి మునుకుంట్ల గోపాల్, సింగినేని గోపాల్, జగిని లింగారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి తరానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయం


నాంపల్లిలో బాలికలకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్

నాంపల్లి, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శనీయమని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు పోలె వెంకటయ్య, గేర నర్సింహ,భాస్కర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో

మర్రిగూడ : సావిత్రిబాయిపూలే జయంతిని గురువారం మర్రిగూడ కస్తూర్బా బాలికల పాఠశాలలో యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అంబేద్కర్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మునుగోడు, న్యూస్‌టుడే : విద్యకోసం అలుపెరగని పోరాటాలు చేసిన గొప్ప వనిత సావిత్రిబాయి పూలే అని టీ-మాస్ ఛైర్మన్ జిడిమెట్ల రవీందర్ కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బండా శ్రీశైలం, యాదయ్య, నర్సింహాచారి, వెంకటాచారి, ఉదయకృష్ణ, గుర్రాల నాగయ్య, సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

చండూరు, న్యూస్‌టుడే : నల్గొండలో ఈనెల 19 నుంచి 21 వరకు జరిగే ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం బాగ్ కన్వీనర్ పేర్ల గణేశ్ పిలుపునిచ్చారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి ఏబీవీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. సభలో రాష్ట్ర కమిటీ నియామకం ఉంటుందని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతోందని తెలిపారు. ఆయన వెంట అనిల్, సందీప్, శ్రీహరి, స్వామి, రాజు, ఉపేంద్ర, రాహుల్, భరత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

చామలపల్లి(చండూరు), న్యూస్‌టుడే : చామలపల్లి గ్రామంలో కన్నెస్వామి మేక రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను గురువారం ఘనంగా నిర్వహించారు. మెట్లపూజ, అభిషేకాలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు నర్సింహ, చారి, శ్రీనివాసులు, సాంబశివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

EICHER380 ట్రాక్టర్ 2016 Rc నెం. TS05EU9551 (T.R.No.TS05MTR5714) ట్రాక్టర్ ఉన్నది ఉన్నట్లుగా అమ్మకం కలదు. సుందరం ఫైనాన్స్ లి. పైడిమర్రి టవర్స్, రెడ్డి కాలనీ, మిర్యాలగూడ. ✆ 08689-246688, 94409 09814.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Franchise Opportunity Turn Your Passion for Education into a Lucrative Business Opportunity Spoken English/ Soft Skills Entrance Coaching Institute in Hyd 7032234599

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు మంచి ఆదాయం. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును. రోజుకు 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 89397 01408, 73580 90036.

BUILDING & CONSTRUCTION

బిల్డింగ్ మెటీరియల్స్: SEM స్టోన్ క్రషర్, రోబోసాండ్, 6MM to 65MM రెడీమిక్స్ కాంక్రీట్ M10 to m40 నాణ్యమైన క్వాలిటీ అందుబాటు ధరలలో రోడ్లు మరియు భవనాలకు లభించును. నార్కట్‌పల్లి & మిర్యాలగూడ. సెల్: 77299 99731,25,29.

EDUCATION

అడ్మిషన్లు ప్రారంభం పరిమిత సీట్లు మాత్రమే యాదాద్రి జిల్లా ఆత్మకూర్ జూనియర్ కళాశాల ఆత్మకూర్‌లో ప్రభుత్వ గుర్తింపుచే వృత్తి విద్యాకోర్సులు 1. ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, 2. హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్. అర్హత: SSC, స్త్రీ/పు. 9 నెలల కోర్సులు. 99858 58864, 99894 99978.

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

HOUSE FOR SALE

హయత్‌నగర్ పెద్దఅంబర్‌పేట్ వద్ద హైవేకి కేవలం 1/2 కి.మీ. దూరం, HMDA వెంచర్‌లో 167, 183, 220 గ॥లలో 2BHK Indp. హౌసెస్ అమ్మబడును. 80% లోన్. ✆ 9666685333.

నిర్మల హాస్పిటల్ వెనుక 210 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు 28 లక్షలకు అమ్మకానికి కలదు. సంప్ర: 9000140417

Hyd కి అతిచేరువలో చౌటుప్పల్ దగ్గర 2 BHK Indp హౌస్ 14.85 L కే, 80% బ్యాంక్‌లోన్. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే. ✆ 9030709670.

PLOT FOR SALE

వరంగల్‌హైవే @ భువనగిరిలో HMDA అప్రూవ్డ్ L.P No. 68/17. Resi. ప్లాట్లు గ॥కే॥ 6,999/-, 80% బ్యాంక్‌లోన్ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, లై॥టై॥ రి॥షిప్. ఫ్రీ. స్పా॥ రి॥ ✆ 9704919388

యాదాద్రి సమీపంలో DTCP Approved లేఅవుట్ నందు EMI సౌకర్యంతో Open Plots అమ్మకానికి కలవు. సంప్ర॥ No: 8121310200/ 8801198899

G.S.R డెవలపర్స్‌వారి DTCP అప్రూవ్డ్ లే అవుట్ పూర్తి డెవలప్‌మెంట్‌తో చిల్లకల్లు టోల్‌గేట్‌కు అతి దగ్గర్లో, NH- 9 HYD హైవేకు ఆనుకుని క్యాపిటల్‌కు అతి దగ్గర్లో ప్లాట్లు అమ్మకం. లోన్ సౌకర్యం కలదు. ✆ 98666 62791, 85559 26465.

అమరావతికి 4 KM దూరంలో మరియు నేషనల్ హైవేని ఆనుకొని ఓపెన్ ప్లాట్స్ కలవు. చ.అ. 500/- మాత్రమే. ORRకి దగ్గర్లో స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 76809 35678.

హయత్‌నగర్ రామోజీఫిల్మ్‌సిటి ORR కి దగ్గర కేవలం రూ: 4,500/- లకే చ॥గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Devp తో ఇండ్ల మధ్య ప్లాట్లు సంప్ర: 9849364477, 8897836666

SECONDS SALE

సూపర్ మార్కెట్ ర్యాకులు అమ్మబడును. కావలిసిన వారు సంప్రదించగలరు. Ph: 99892 16900.

బట్టల షాపుకు సంబంధించి న్యూమోడల్ క్యాష్‌కౌంటర్, గ్లాస్ మోడల్ ర్యాక్స్, స్టాండ్స్ తక్కువ రేటుకే అమ్మబడును. కావల్సిన వారు సంప్ర॥ 8500702015, 89198 48394, నల్లగొండ.

JOBS

Wanted Finance Executives at Bajaj Show Room @ Nalgonda Contact: Kakateeya Auto Lines, Masab Tank, Hyd. Ph: 7799906584/ 9100071191

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

ఇఫ్‌కో –టోకియో ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, వయస్సు: 27 సం॥. సెల్: 98481 82135.

సిటీ ఆటోమొబైల్ షాపులో పనిచేయుటకు గుమస్తాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. నల్గొండలో. ✆ 98487 97972, 99851 61587.

మేరెడ్డి హోండ మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల బ్రాంచి లందు సర్వీస్ సూపర్‌వైజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, హెల్పర్స్, బ్రాంచి మేనేజర్స్ కావలెను. సంప్ర: 96186 88188, 96186 88211.

నల్లగొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీలో అకౌంటెంట్ 1 Year Tally Exp. గల వారు Male/Female కావలెను. సంప్ర: 99513 00029.

చౌటుప్పల్ సన్‌సాయి బజాజ్ షోరూం నందు పని చేయుటకు Sr. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన టెలికాలర్ (లేడి), సర్వీస్ అడ్వైజర్ కావలెను. ✆ 91608 99951.

For Advertisement Enquiry
Please Contact to
91770 09937
96528 85838

గుడ్ న్యూస్, LIC ఏజెంట్స్, RMP డాక్టర్స్ ఇతర బిజినెస్‌మెన్‌లకు మంచి అవకాశం, నెలకు మీ స్వంత పనులతోపాటు మా సంస్థ పనిచేస్తూ.. అధిక మొత్తంలో సంపాదించుకునే అవకాశం. Cont: 9603244879, 8886652678.

వర్కర్స్ కావలెను. M/F (ఆడ/మగవారు) శ్రీరాజరాజేశ్వరి ఆటోమొబైల్స్ సూర్యాపేట నందు పనిచేయుటకు కావలెను. అనుభవం గలవారికి మంచి జీతం ఇవ్వబడును. ✆ 98484 32971.

ప్రముఖ ట్రాక్టర్ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & మెకానిక్స్ స్పేర్స్ & ఫైనాన్స్ నందు 2సం॥ అనుభవం కావలెను. 76609 09894, 95429 62233.

శ్రీరియబోటిక్ ప్యాషన్ వరల్డ్ భువనగిరి నందు పనిచేయుటకు అనుభవం గల టైలర్స్, మగ్గం వర్క్ చేయుటకు కావలెను. పార్ట్/ఫుల్‌టైం 88861 99988, 62814 23224.

జీతం 10 వేలు, 8 గం॥ డ్యూటీకి సెక్యూరిటీ గార్డ్స్ మేళ్ళచెరువు సిమెంట్ ఫ్యాక్టరీలో కావలెను. Q: 10th, వ: 20 to 40, ఎత్తు: 5-5, ఫ్రీ రూం, క్యాంటీన్ సదుపాయం. నోఫీజ్. ✆ 79814 01490, 93469 73791.

నల్గొండ పట్టణములో ప్రముఖ ఫార్మసిలో పనిచేయుటకు అనుభవం గల ఫార్మాసిస్టు సిబ్బంది కావలెను. సంప్రదించండి. ✆ 9030006069 Mail: smi.farook@gmail.com

MARKETING / SALES

Required Residential Sales Executive for Industrial Equipment for Total Nalgonda Shalimar Foundry ✆ 9100957903

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆలయంలో శాస్త్రోక్త పూజలు



స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బాలాలయంలో గురువారం నిత్యపూజలు ఆలయ సంప్రదాయంగా కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో మొదలైన ఆలయ కార్యక్రమాలు రాత్రి జరిగిన శయనోత్సవంతో ముగిశాయి. సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపిన పూజారులు ప్రతిష్ఠమూర్తులను హారతితో కొలిచి ఉత్సవమూర్తులను అభిషేకించారు. తులసీదళాలతో అర్చించి దర్శనమూర్తులకు స్వర్ణపుష్పాలతో అర్చన జరిపారు. మహామండపంలో ఉత్సవ మూర్తులను అలంకరించి కల్యాణోత్సవాన్ని చేపట్టారు. తొలుత సుదర్శన నారసింహయాగం, సంప్రోక్షణ జరిపిన మూర్తులను అలంకరించి గజవాహనంపై కల్యాణమూర్తులను అధిష్ఠింపచేసి సేవోత్సవాన్ని చేపట్టారు. ముఖమండపంలో స్వామికి అష్టోత్తరం కొనసాగింది. సాయంత్రం వేళ అలంకార సేవోత్సవం, రాత్రి ఆరాధన, సహస్రనామార్చన నిర్వహించారు. పుష్కరిణి చెంత గల ఆంజనేయస్వామి ఆలయంలో సహస్రనామార్చన జరిపి కొలిచారు. రామలింగేశ్వరుడి ఆలయంలో నిత్యపూజలు కొనసాగాయి. గురువారం భక్తుల రద్దీ సాధారణంగా కొనసాగింది.



అష్టోత్తరం చదివిస్తున్న భక్తులు

ఇంటర్ విద్య బలోపేతానికి కృషి



నర్సిరెడ్డిని, సుధారాణిని సన్మానిస్తున్న డీఐఈవో హన్మంత్‌రావు, అధ్యాపకులు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ఇంటర్ విద్య బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం కృషి చేస్తుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హన్మంత్‌రావు పేర్కొన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర, ఒకేషనల్ కళాశాలలో ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మందడి నర్సిరెడ్డి, అధ్యాపకుల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఎన్నికైన సుధారాణిల సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. ఇంటర్ బోర్డుకు సలహాలు, సూచనలు అందించేందుకు ప్రిన్సిపాళ్ల సంఘం ముందుండాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు కళాశాలలు కృషి చేయాలని కోరారు. అనంతరం నర్సిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు నరేందర్‌కుమార్, అశోక్‌రెడ్డి, గోనారెడ్డి, సుధారాణి, యాదయ్య, కోటేశ్వర్, అన్సారీ, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు విస్తృత సేవలు



రుణాలు పంపిణీ చేస్తున్న బ్యాంకు అధికారులు.

నల్గొండ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఎస్‌బీఐ ఖాతాదారులకు విస్తృత సేవలందిస్తున్నట్లు హైదరాబాద్ సీజీఎం జేఆర్ స్వామినాథన్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌బీఐ రీజినల్ స్థాయి బ్యాంకులో నిర్వహించిన వివిధ బ్రాంచి మేనేజర్ల సమావేశంలో మాట్లాడారు. మార్కెట్‌లో ఖాతాదారులకు అవసరమైన బీమాలు, డిపాజిట్లు సేకరణ చేస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్ ఇతర అనుబంధ శాఖలు పూర్తిగా విలీనమయ్యాయని, ప్రస్తుతం 48శాఖలుగా పనిచేస్తున్నాయన్నారు. అంతకుముందు మహిళా సంఘాలకు రుణాలను పంపిణీ చేశారు. సమావేశంలో జనరల్ మేనేజర్ యుఎన్ మైయా, రీజినల్ మేనేజర్ వెంకటరాం, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి సాక్షాత్కార ఉత్సవాలు



ముస్తాబైన కేతేపల్లి చర్చి

కేతేపల్లి, న్యూస్‌టుడే: కేతేపల్లి జపమాలమాత చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు ఈనెల 5 నుంచి 7 వరకు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. క్రీస్తు జన్మవృత్తాంతం తెలిపే సంఘటనను సాక్షాత్కారంగా భావిస్తారు. ఈ సంఘటనకు నిదర్శనంగా ఈ చర్చిలో ప్రతి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తారు. క్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలిపే క్రిబ్ (పశువులపాక)లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

కార్యక్రమాలివే: ఈనెల 5న ఉత్సవాల ప్రారంభం, ముగ్గురు రాజుల నాటిక ప్రదర్శన, క్రీస్తు జన్మవృత్తాంతం ప్రసంగాలు, పూజలు జరుగనున్నాయి. 6న బిషప్ సందేశం, మతగురువులు, మత కన్యల పూజా కార్యక్రమాలు, క్రీస్తుకు కొవ్వొత్తుల సమర్పణ తదితర కార్యక్రమాలుంటాయి. 7న శాంతి ప్రదర్శన, ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మత గురువులు, ప్రముఖుల రాక: కేతేపల్లిలో నిర్వహించే క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ జిల్లాల బిషప్‌లు, మోనిస్ఇగ్నోర్‌లు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న చర్చీల మత గురువులు, మతకన్యలు హాజరుకానున్నారు.

అరెస్టులు ఆపకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం



మాట్లాడుతున్న సీతయ్య

పానగల్, న్యూస్‌టుడే: గంగిరెద్దుల ఆటలు ఆడిస్తూ సంచార జీవనం కొనసాగిస్తున్న కులాలను అరెస్టు చేస్తున్న ప్రభుత్వం వెంటనే వాటిని నిలిపివేయాలని, లేనిపక్షంలో సీఎం ఇంటిని ముట్టడిస్తామని గంగిరెద్దుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు సీతయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమను విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో తమకు అవకాశం లేకుండా చేశారన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతయ్య, నర్సింహ, కాశయ్య, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో



ఉద్యోగ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

టాస్క్ విద్యార్థులకు మహేంద్రప్రైడ్ వారిచే నిర్వహిస్తున్న ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ మారం నాగేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యతోపాటు ఉపాధి అవకాశాలకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మహేంద్ర ప్రైడ్ ప్రతినిధి లోకేష్ 2వ రోజు శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మధు, కళాశాల టీపీవో నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా 'ఉపాధి' దారి

(మొదటి పేజీ తరువాయి) అధికారి కన్వీనర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి, జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సభ్యులుగా కొనసాగనున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో పనులు గుర్తించాలని సంకల్పించారు. సర్పంచి, అధికారుల ఆమోదంతో పనులను నామినేషన్‌పై వీటిని నిర్వహించనున్నారు. అధికారులు పనుల ఎంపిక, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

ప్రతిపాదనలు చేస్తున్నాం

–దయాకర్‌రెడ్డి, ఈఈ పంచాయతీరాజ్ శాఖ నల్గొండ

ఉపాధి హామీ పథకంలో మంజూరైన సిమెంట్ రహదారుల పనుల గుర్తింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాం. ఆయా గ్రామాల్లో అవసరమైన చోట సిమెంట్ రహదారులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఏడాది మార్చి లోపు పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

దస్తావేజులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి

(మొదటి పేజీ తరువాయి) జరిగి భూముల విలువలు గణనీయంగా పెరగడం, స్థిరాస్తి వ్యాపారం పుంజుకోవడంతో ఈ తరహా లావాదేవీలు ఆయా ప్రాంతాలకు పరిమితమయ్యాయి. రూ.30 లక్షల విలువైన ఆస్తులు కొనుగోలు చేసిన వారికి ఏ విధంగా ఆ డబ్బులు సమకూరాయనే అంశాన్ని, ఆ డబ్బుకు ఆదాయపు పన్ను చెల్లించారా లేదా అన్న విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఆస్తులు విక్రయించిన వారు వచ్చిన ఆదాయంలో పన్ను చెల్లించారా లేదా అన్న విషయాలను అధికారులు పరిశీలన జరిపి నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ తరహా లావాదేవీలపై ఐటీ అధికారులు ఆరు సంవత్సరాల వ్యవధిలో ఎప్పుడైనా నోటీసు ఇచ్చే అవకాశం ఉంది.

ఆదాయపు పన్ను నోటీసులు ఇలా..

ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదాయపు పన్ను శాఖకు సూర్యాపేట, నల్గొండలో కార్యాలయాలు ఉన్నాయి. సూర్యాపేట కార్యాలయం పరిధిలోకి భువనగిరి డివిజన్; నల్గొండ కార్యాలయం పరిధిలోకి మిర్యాలగూడ డివిజన్ వస్తుంది. సేకరించిన సమాచారం మేరకు అధికారులు ఆస్తి విక్రయించిన వారికి ఆదాయపు పన్నుశాఖ చట్టం 1961 సెక్షన్ 50సీ ప్రకారం నోటీసును, కొనుగోలు చేసిన వారికి సెక్షన్ 56 టూబీ(7) ప్రకారం నోటీసు జారీ చేసి వివరాలను సేకరిస్తున్నారు. పన్ను చెల్లించని వారి నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఈ సమయంలో యజమానుల ఆదాయం సోర్స్, ఐటీ రిటర్నులు దాఖలు చేశారా అన్న విషయాలను పరిశీలించి చర్యలు చేపడుతున్నారు.

తెలివిగా తప్పించుకుంటున్నారు

ఆదాయపు పన్ను శాఖ దృష్టి నుంచి తప్పించుకునేందుకు పలువురు తెలివిగా వ్యూహాలు పన్నుతున్నారు. రూ.30 లక్షల విలువను చూపించకుండా జాగ్రత్త పడుతున్నారు. కొనుగోలు చేసే ఆస్తిని నాలుగు నుంచి ఆరు భాగాలుగా విభజించి వేర్వేరుగా తమ కుటుంబ సభ్యులు, బినామీల పేరిట వేర్వేరుగా దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఈ ప్రక్రియకు కొందరు సబ్‌రిజిస్ట్రార్లు లోపాయకారికంగా సహకరిస్తున్నారు. దీంతో ఆయా దస్తావేజులపై ఐటీ శాఖ దృష్టి పడటం లేదు.

నేరుగా సేకరిస్తున్నారు–మోహన్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రారు

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొనసాగుతున్న లావాదేవీల వివరాలను ఐటీ శాఖ అధికారులు నేరుగా సేకరిస్తున్నారు. సబ్‌రిజిస్ట్రార్లు ఆనవాయితీగా ఏటా ఆగస్టులో రూ.30 లక్షల విలువైన దస్తావేజుల వివరాలను ఐటీ శాఖకు పంపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.30 లక్షల విలువైన దస్తావేజుల వివరాలు ప్రస్తుతం మా వద్ద అందుబాటులో లేవు. వివరాలను ఏటా అందరూ సబ్‌రిజిస్ట్రార్లు పంపించే విధంగా చర్యలు చేపడుతున్నాం.

జిల్లా విద్యా సదస్సును జయప్రదం చేయాలి


చండూరు, న్యూస్‌టుడే : గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సమాఖ్య(ట్రస్మా) ఆధ్వర్యంలో ఈనెల 7న నల్గొండలో జరిగే జిల్లా విద్యాసదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు చండూరులోని గాంధీజీ పాఠశాలలో ఆ సంఘం నాయకులతో కలిసి గురువారం గోడపత్రికలను విడుదల చేసి మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల బలోపేతానికి, అందులో పనిచేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి బరోసా కల్పించేందుకే సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రస్మా ద్వారా రానున్న రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తూ అకాల మరణం పొందిన ఉపాధ్యాయులు, సిబ్బంది కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, అశోక్, భాస్కర్, చంద్రశేఖర్, రమేష్, నర్సింహ, వెంకన్న పాల్గొన్నారు.

వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

నకిరేకల్, న్యూస్‌టుడే: వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.సుదర్శన్ చెప్పారు. నకిరేకల్‌లో నిర్వహించిన ఓగోడు పీహెచ్‌సీ సామాజిక ఆరోగ్య అధికారిణి (సీహెచ్‌వో) డి.ప్రమీలాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభలో మాట్లాడారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి మత్స్యగిరి, డివిజన్ అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బాలనరేందర్, ఓగోడు, శాలిగౌరారం వైద్యాధికారులు శివప్రసాద్‌రెడ్డి, వెంకన్న, సంఘం నాయకులు ప్రమీలాదేవిని సన్మానించారు.

పౌష్టికాహారానికి పెద్ద పీట

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1.4 లక్షల మందికి లబ్ధి



ఆరోగ్యలక్ష్మి

ఒక సంపూర్ణ భోజనం ద్వారా గర్భవతి బాలింతకు వచ్చే పోషక విలువలు

ప్రాజెక్టు: ఆలేరు అంగన్ వాడి కేంద్రం: కొలనుపాక-4

క్ర సం	పేరు	గ్రాములు	ధర	క్యాలరీస్	ప్రొటీన్	కాల్షియం
1.	బియ్యం	150 గ్రా॥	0.50 పై	431.3	8.5	12.5
2.	కంది పప్పు	30 గ్రా॥	2.10 పై	104.4	7.25	22.5
3.	నూనె	16 గ్రా॥	1.00 పై	144	-	-
4.	పాలు	200 గ్రా॥	5.60 పై	234	8.60	420
5.	కోడిగ్రుడ్డు	50 గ్రా॥	3.50 పై	86.5	6.65	30
6.	కూరగాయలు [illegible]	50 గ్రా॥	1.40 పై	52.5	1.8	16.06
7.	పోపు సమాన్లు	-	0.50 పై	-	-	-
8.	కుక్కింగ్	-	0.30 పై	-	-	-
9.	ట్రాన్స్‌పోర్టు	-	0.10 పై	-	-	-
	మొత్తం		15 రూ॥	1052.7	32.8	501.06

ఆరోగ్యలక్ష్మి పథకంలో అమలవుతున్న ఆహార పట్టిక

ఆలేరు, న్యూస్‌టుడే: మాతాశిశు సంరక్షణకు రాష్ట్ర సర్కారు ప్రాధాన్యమిస్తోంది. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనలో కీలకమైన అంశంపై ప్రభుత్వం ఇటీవల మరో నిర్ణయాన్ని తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు అందిస్తున్న అనుబంధ పౌష్టికాహారాన్ని మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టింది. చర్యల్లో భాగంగా ఇప్పటి వరకు ఇందుకు కేటాయిస్తున్న నిధుల మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మెరుగైన సేవలు అందనున్నాయి. వార్షిక ధరల సూచిక (యాన్యువల్ కాస్ట్ ఇండెక్స్) ప్రకారం పెరిగిన ధరలకనుగుణంగా నిధులు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది అంగన్‌వాడీ కేంద్రాలను మరింత పటిష్ఠం చేయడానికి ఉపకరిస్తుంది. ఇదే సమయంలో అంగన్‌వాడీల నిర్వహణ తీరు, కొంత మంది సిబ్బందిపై వస్తున్న ఆరోపణలపై దృష్టి సారించి పర్యవేక్షణను పెంచితే మరింత సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

పేద మహిళలకు లబ్ధి

ధరల పెరుగుదలతో అంగన్‌వాడీల్లో నాసిరకం పౌష్టికాహారం అందిస్తూ క్షేత్రస్థాయిలో కొందరు లక్ష్యానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం నిధుల కేటాయింపును పెంచకపోతే పౌష్టికాహారం మరింత నాసిరకంగా మారుతుందనే ఆలోచనతో తాజాగా ధరల పెంపు చేపట్టింది. ప్రారంభం నుంచి అందిస్తున్న పౌష్టికాహారాన్ని 2013 సంవత్సరం నుంచి ప్రభుత్వం విస్తరించింది. గతంలో కేవలం చిన్నారులకే పరిమితం కాగా ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా గర్భిణులు, బాలింతలకు వర్తింపజేసింది. ప్రస్తుతం 'ఆరోగ్యలక్ష్మి' పేరిట అమలు చేస్తున్న ఈపథకంలో ధరల పెరుగుదల ప్రభావం కూడా తాజాగా ధరల పెంపునకు కారణమైంది. దీంతో లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో పోషకాహారం అందే అవకాశం ఏర్పడింది.

కేటాయింపు ఇలా..

6 నెలల నుంచి 6 సంవత్సరాల లోపు వారికి గతంలో రోజుకు రూ.6 కేటాయించగా ప్రస్తుతం రూ.8కి పెంచారు. గర్భిణులు, బాలింతలకు రోజుకు రూ.7 నుంచి రూ.9.50కి పెంచారు. పోషకాహార లోపంతో బాధపడే వారికి రూ.9నుంచి రూ.12కు పెంచారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 18 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 70,516 మంది చిన్నారులు, 29,905 మంది గర్భిణులు, 40,020 మంది బాలింతలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వంపై నిత్యం రూ.2.65 లక్షల చొప్పున అదనపు భారం పడనుంది.

భూ సేక'రణం'

(మొదటి పేజీ తరువాయి) చెందిన భూమి 239 ఎకరాలు ఉండగా...మిగిలినది అసైన్డ్, ప్రభుత్వ భూమి. అయితే క్షేత్రస్థాయిలో సర్వే పనులకు ప్రజల నుంచి అధికారులకు అడ్డంకులు ఎదురవుతున్నాయి. పరిహారం ప్రకటించిన తర్వాతే సర్వే పనులు చేపట్టాలని గంధమల్ల రిజర్వాయర్ పరిధిలోని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. తమకు భూమికి, భూమి లేదా బహిరంగ మార్కెట్ ధరకు పరిహారం చెల్లించి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే తమ బతుకులు ఆగం అవుతాయని ఆవేదన చెందుతున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి సర్వే నిర్వహించలేదు. భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో తాము నిమగ్నమయినందున భూ సేకరణకు సంబంధించిన అంశాలపై నీటిపారుదల శాఖ అధికారులే రైతులతో చర్చిస్తున్నారని సంబంధిత రెవిన్యూ అధికారులు 'ఈనాడు'కు వెల్లడించారు.

సామర్థ్యం పెంపుపై ఆందోళన

16వ ప్యాకేజీ కింద బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మించనున్నారు. మొత్తం రూ.1700 కోట్ల అంచనాతో 11.39 టీఎంసీల సామర్థ్యంతో ఈ జలాశయాన్ని నిర్మించనున్నారు. జలాశయం నిర్మాణంలో 3,977 ఎకరాలు ముంపునకు గురవుతుండగా... తొలుత ప్రభుత్వం దీనిని ఒక టీఎంసీకన్న తక్కువ నీటి నిల్వ జలాశయంగానే నిర్మించాలని నిర్ణయించింది. దీంతో అప్పట్లో 123 జీవో కింద అధికారులు 507 ఎకరాలను సేకరించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) దీనిని కొట్టివేయడంతో మలి దశలో ఇప్పటివరకు ఒక్క ఎకరం కూడా సేకరించలేదు. అయితే ప్రాజెక్టు నిర్మాణానికి కావల్సిన భూమిలో తొలి దశలో 2,658 ఎకరాలను సర్వే చేయాలని రెవిన్యూ యంత్రాంగం ప్రాథమికంగా నిర్ణయించగా..ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదు. ముంపు గ్రామాల ప్రజలు, రైతులు పరిహారంపై కచ్చితమైన హామీ ఇస్తే తప్ప తాము భూసేకరణను జరగనివ్వమని డిమాండ్ చేయడంతో అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. భువనగిరి మండలం తిమ్మాపూర్ పూర్తిగా.. బస్వాపూర్, వడపర్తి గ్రామాలు దాదాపు 80 శాతం మేర, తుర్కపల్లి మండలం రుస్తాపూర్, యాదగిరి గుట్ట మండలం జంగంపల్లి, చౌగ్లనాయక్‌తండా, లక్ష్మినాయక్ తండాలు పాక్షికంగా ముంపునకు గురవుతున్నాయి. దీంతో ముంపు గ్రామాల ప్రజలు మాత్రం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

కాల్వలకు సుముఖత

ప్రాజెక్టు నిర్మాణాలకు భూమిలివ్వడానికి విముఖత వ్యక్తం చేస్తున్న ముంపు గ్రామాల ప్రజలు, రైతులు ఈ జలాశయాల కాల్వలకు మాత్రం భూమిని ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఒక్క గంధమల్ల జలాశయ కాల్వలకే దాదాపు 800 ఎకరాల మేర భూమిని సేకరించామని రెవిన్యూ వర్గాలు స్పష్టం చేశాయి.

భూమికి భూమి ఇవ్వాలి



– బొత్త రాములు, గంధమల్ల ప్రాజెక్టు నిర్వాసితుడు

నిర్వాసితులను ఏ రకంగా ఆదుకుంటామో స్పష్టతనివ్వకుండా అధికారులు భూ సేకరణ చేపడుతామంటే కుదరదు. నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే ఈ ప్రక్రియను చేపట్టాలి. ప్రభుత్వం కచ్చితంగా జలాశయాలను నిర్మిస్తామంటే మాత్రం మాకు ఏ పరిహారం వద్దు. భూమికి భూమి, ఇళ్లకు ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి.

మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలి



– రమణ కుమార్, నిర్వాసితుడు

జలాశయాల నిర్మాణంతో మా బతుకులు బజారున పడుతున్నాయి. మా భూములకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం, మాకు రావాల్సిన ప్యాకేజీని ఇచ్చిన తర్వాతనే రిజర్వాయర్ల నిర్మాణ పనులు చేపట్టాలి.

అందరికీ న్యాయం చేస్తాం

– జి.రవినాయక్, సంయుక్త కలెక్టరు, యాదాద్రి భువనగిరి జిల్లా

రెండు జలాశయాల నిర్మాణంలో కావల్సిన భూసేకరణను రైతులతో మాట్లాడే చేస్తాం. ముంపు గ్రామాల్లో వారికి కావాల్సిన పునరావాస ప్యాకేజీ, భూమికి మార్కెట్ ధర ప్రకారం వారికి అన్యాయం జరగకుండా పరిహారం చెల్లిస్తాం. అందరి ఆమోదంతోనే ప్రాజెక్టు పనుల్లో ముందుకెళ్తున్నాం. భూసేకరణ అంశంపై ముంపు గ్రామాల ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నాం. కొన్ని గ్రామాల ప్రజలు ఇప్పటికే తమ ఆమోదాన్ని అధికారులకు తెలియజేశారు.

శిశుగృహ సందర్శన



పాపకు చరవాణిని చూపిస్తున్న కలెక్టర్

నల్గొండ వన్‌టౌన్, న్యూస్‌టుడే: శిశుగృహను శిశుసంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్ర కలెక్టర్ డా॥ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిశువుల యొక్క ఆరోగ్యం గురించి నర్సులను, శిశుగృహ ఆయాలను అడిగి తెలుసుకున్నారు. శిశుగృహలో ఉన్న వసతులను గురించి తెలుసుకున్నారు. ప్రతి శిశువు శిశుగృహలో చేర్పించి ఎన్ని రోజులు అయిందీ.. వారి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకున్నారు. పిల్లలకు వచ్చే వ్యాధులు గురించి కూడా వాకబు చేశారు. వారి ఆరోగ్యం గురించి తెలుసుకోవాలంటే తల్లిదండ్రుల ఆరోగ్య విషయాలను కూడా తెలుసుకోవాలని డైరెక్టర్ సూచించారు. శిశుగృహకు శిశువులను తీసుకునే వారు కనీసం ఒక నెల తల్లిపాలు ఇచ్చిన తర్వాత మాత్రమే తీసుకోవాలని సూచించారు. తల్లిపాల ద్వారా పిల్లలలో రోగ నిరోధకశక్తి పెరుగుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ శిశుగృహలో కల్పించిన వసతులు, తీసుకున్న చర్యలు గురించి డైరెక్టర్‌కు వివరించారు. అనంతరం శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను, రోగులకు అందిస్తున్న సేవలను గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రకాశం బజార్‌లో ఉన్న వన్‌స్టాప్ కేంద్రాన్ని కూడా ఆమె సందర్శించారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్వో మాలె శరణ్యారెడ్డి, ఐసీడీఎస్ ఆర్జెడీ లలితా కుమారి, డీడీ ఆస్రీత, ఐసీడీఎస్ పీడీ బి.పి.పుష్పలత, పిల్లల వైద్యనిపుణులు శ్రీకాంత్, సీడీపీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా, జైలు

చౌటుప్పల్‌గ్రామీణం, న్యూస్‌టుడే : రాచకొండ కమిషనర్ మహేష్ ఎం.భగవత్ ఆదేశాల మేరకు డిసెంబరు 31న రాత్రి పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులను గురువారం రామన్నపేట కోర్టులో హాజరుపర్చినట్లు చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్సై కొన మధుసూదన్ తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడిపిన 33 మంది వ్యక్తులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా రూ.24,500 జరిమానా విధించినట్లు చెప్పారు. మోతాదుకు మించి మద్యం తాగిన ఒకరికి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.



కేవీకే గడ్డిపల్లి కేంద్రంలో బిందు సేద్యం పరికరాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

ఒకవైపు చదువు.. మరోవైపు ఉపాధి

- ఇంటర్ వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు ఓజేటీ
- ఉపాధి కల్పన రంగాల్లో క్షేత్ర స్థాయి ప్రదర్శనలు

నడిగూడెం, న్యూస్‌టుడే:

ఇంటర్ విద్యతో పాటు పలు స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడేందుకు వృత్తి విద్య కోర్సుల విద్యార్థులకు ఇంటర్ బోర్డు 'ఆన్ ద జాబ్ ట్రెయినింగ్' (ఓజేటీ) ఇస్తోంది. కోర్సులకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో మూడు నెలల పాటు విద్యార్థులు ప్రత్యేక శిక్షణ అందజేస్తోంది. తరగతి గదిలో పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా వాటికి సంబంధించిన ప్రయోగపూర్వక విద్య అందిస్తోంది. ఇంటరు బోర్డు 26 రకాల వృత్తి విద్యాకోర్సులను నిర్వహిస్తుంది. అన్ని వృత్తి విద్యా కోర్సుల్లో చదువుకునే విద్యార్థులకు క్షేత్ర స్థాయి శిక్షణ తప్పనిసరి. ప్రతి ఏడాది అక్టోబరు నుంచి డిసెంబరు వరకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు ఉంటాయి.

క్షేత్ర స్థాయిలో..

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు తాము చదువుతున్న గ్రూపులకు అనుబంధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్న సంస్థల్లో మూడు నెలల పాటు క్షేత్ర స్థాయిలో శిక్షణ పొందుతారు. పరిశీలించిన క్షేత్రాలు, స్వయంగా నేర్చుకున్న అంశాలపై ప్రత్యేకంగా ఒక నివేదిక తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకు గాను ఇంటరు బోర్డు 100 మార్కులను విద్యార్థులకు కేటాయిస్తుంది. క్షేత్ర స్థాయి ప్రదర్శనలో విద్యార్థుల నైపుణ్యాన్ని బట్టి మార్కులు వేస్తారు. దీనివల్ల స్వయం ఉపాధి కల్పన, రంగాలపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలనేది ఇంటరు బోర్డు ప్రధాన లక్ష్యం. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.


మోటారు వైండింగ్‌పై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

అవగాహన కలిగింది

–కె.ప్రవళిక, విద్యార్థి



తరగతి గదిలో వినే పాఠ్యాంశాలతో పాటు పలు కార్యాలయాల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించాం. వాటి నిర్వహణ, కార్యాలయం పనితీరు పూర్తిగా అవగతమైంది. ఈ కోర్సు చదవడం వల్ల ఏయే ప్రయోజనాలు దక్కుతాయో క్షేత్ర స్థాయి ప్రదర్శన వల్ల తెలుసుకోగలిగాం. కంప్యూటర్ ట్యాలీ కోర్సుపై ప్రత్యేకంగా శిక్షణ పొందాం. ఇది మాకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

ఓజేటీ.. విద్యార్థుల పాలిట వరం

–వై.రామమూర్తి, అధ్యాపకుడు



ఓజేటీలో మూడు నెలల పాటు ఇచ్చే శిక్షణ విద్యార్థులకు వరం లాంటిది. దీనిని సద్వినియోగం చేసుకుంటే ఇంటర్ స్థాయిలోనే స్వయం ఉపాధిని సులభంగా పొందవచ్చు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరే విద్యార్థులకు ఈ శిక్షణ కీలకమైంది. క్షేత్ర ప్రదర్శనలో నేర్చుకున్న అంశాలు నిజజీవితంలో స్థిరపడేందుకు ఎంతగానో దోహదపడతాయి.

ఏదో ఒక పని చేసుకోవచ్చనే నమ్మకం ఏర్పడింది

–శ్రీను, విద్యార్థి



కేవలం పుస్తకాలు, పాఠ్యాంశాలు, ప్రయోగాలు, బొమ్మలతోనే కాకుండా నేరుగా మోటార్లు, స్టార్టర్లు, రిపేరు, వైరింగ్, వైండింగ్, విద్యుత్తు నియంత్రికల ఏర్పాటు వంటి వాటిపై ప్రయోగపూర్వకంగా పరిశీలించాం. ఉద్యోగాలు రాకపోయినా సొంతంగా ఏదో ఒకపని చేసుకోవచ్చునే నమ్మకం ఏర్పడింది. ఇలాంటి శిక్షణలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయి. శిక్షణను బయటి ప్రాంతాల్లో కాకుండా కళాశాలల్లోనే నిర్వహించేలా ప్రయోగశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

అన్ని గ్రూపుల విద్యార్థులకు క్షేత్ర ప్రదర్శనలు

– బి.జానకిరాములు, నడిగూడెం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్



వృత్తి విద్యా కోర్సులు చదువుకునే విద్యార్థులకు మా కళాశాలల్లో ప్రత్యేకంగా కొన్ని ప్రయోగశాలలు ఏర్పాటు చేశాం. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం ప్రతి కోర్సు విద్యార్థికి మూడు నెలల పాటు ఓజేటీలో భాగంగా అధ్యాపకులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రదర్శన క్షేత్రాలను అప్పుడప్పుడూ సందర్శించి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తున్నాం.

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాం.. – రుద్రంగి రవి, జిల్లా ఇంటర్ విద్యాధికారి, సూర్యాపేట



బోర్డు నిబంధనల ప్రకారం వృత్తి విద్యా కోర్సులు చదువుకునే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రతి కళాశాల ప్రధానాచార్యుల నుంచి శిక్షణకు సంబంధించిన విషయాలను రోజు వారీ నివేదికలు సేకరిస్తూ పర్యవేక్షిస్తున్నాం. అన్ని కళాశాలల్లో పకడ్బందీగా శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆమలయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుపుతున్నాం. జిల్లాలో అన్ని కళాశాలల్లో ఓజేటీ కార్యక్రమం కొనసాగుతోంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

పిడికెడు బియ్యం.. గుప్పెడు మనసు

- ప్రభుత్వ వైద్యశాలలో ప్రతివారం.. పౌష్టికాహారం
- గర్భిణులు, బాలింతలకు ఉచితంగా పంపిణీ
- సత్యసాయి సంస్థ మహిళల సేవ


నకిరేకల్ ప్రభుత్వ వైద్యశాలలో అల్పాహారం పంపిణీ చేస్తున్న సత్యసాయి సంస్థ మహిళలు


ప్రసూతి వార్డులో నవజాత శిశువుల కోసం దుస్తులు పంపిణీ చేస్తున్న సేవాసమితి మహిళలు

ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే పేద గర్భిణులు, బాలింతలకు తమ వంతు సాయం అందిస్తున్నారు.. నకిరేకల్‌కు చెందిన సత్యసాయి సేవా సమితి మహిళా విభాగ్ ప్రతినిధులు. ప్రతివారం వైద్యపరీక్షలకు వచ్చే వారికి పౌష్టికాహారాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అమృత కలశం పేరిట ఆకలి తీరుస్తున్నారు. మహిళా రోగుల కోసం దుప్పట్లు, నవజాత శిశువులకు దుస్తులు ఉచితంగా అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

- నకిరేకల్, న్యూస్‌టుడే:

నకిరేకల్‌లోని ప్రభుత్వ 30 పడకల వైద్యశాలలో ప్రతి బుధవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరం నిర్వహిస్తారు. దీనికి ఈ ప్రాంతంలోని ఐదారు మండలాల నుంచి ప్రతి వారం 150 మందికిపైగా గర్భిణు విచ్చేసి వైద్యపరీక్షలు చేయించుకుంటారు. వీరికి నకిరేకల్ సత్యసాయి మహిళా విభాగ్ ప్రతినిధులు పౌష్టికాహారంగా కిచిడీని తయారుచేసి ఒక్కొక్కరికి 500 గ్రాముల వరకు పంపిణీ చేస్తున్నారు. క్యారెట్లు, కూరగాయలు, పప్పులతో ఈ అల్పాహారాన్ని సత్యసాయి మహిళలే స్వయంగా తయారు చేసి వడ్డిస్తున్నారు. వైద్యశాలలో పురుడు పోసుకున్న మహిళలకు వైద్యుల సూచలనతో ఈ అల్పాహారం అందజేస్తున్నారు. నవజాత శివులకు దుస్తులనూ వీరే పంపిణీ చేస్తున్నారు.

పదేళ్లుగా వనితా సేవల్లో..

నకిరేకల్‌లోని సత్యసాయి సేవా సమితి, దీని అనుబంధ మహిళా విభాగ్‌లు సంయుక్తంగా పదేళ్ల నుంచి మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. నకిరేకల్‌లోని సత్యసాయి మందిరాన్ని శిక్షణ కార్యక్రమాలకు కేంద్రంగా మలిచారు. ఇప్పటి వరకు వీరి ఆధ్వర్యంలో మూడువందల మందికిపైగా మహిళలు ఉచిత శిక్షణ పొందారు.

పేదలకు ఉపయోగం..:

మహేశ్వరి, బాలింత



ప్రతివారం ఈ ఆసుపత్రికి గర్భిణులు చాలా మంది వస్తుంటారు. వైద్యపరీక్షల కోసం చాలాసేపు వేచి ఉండాల్సి వస్తుంది. ఈ పరిస్థితిలో మేము అల్పాహారం అందించడం పేదలకు ఉపయోగం. ఇది మంచి కార్యక్రమం.

ఉచితంగా దుప్పట్లు...:

జి. రజని, సభ్యురాలు



తమ సంస్థ జిల్లా విభాగాన్ని సంప్రదించి నకిరేకల్ వైద్యశాలకు ఇటీవల 30 దుప్పట్లను ఉచితంగా అందజేశాం. ఈ వైద్యశాలకు వచ్చే పేద మహిళా రోగులకు వాటిని ఉపయోగించాలని అధికారులను కోరాం.

పేదలకు సేవ చేయాలని...:

గర్రె నాగమణి, కన్వీనర్, సత్యసాయి సేవా సమితి మహిళా విభాగ్ నకిరేకల్



పేద మహిళలకు మా వంతు సేవచేయాలనే ఐదునెలల నుంచి ప్రభుత్వ వైద్యశాలలో పౌష్టికాహారంగా అల్పాహారాన్ని ఉచితంగా అందిస్తున్నాం. వైద్య పరీక్షలకు ఎంత మంది మహిళలు వస్తే అందరికీ పౌష్టికాహారాన్ని పొట్లాల రూపంలో అందజేస్తున్నాం.

రోజూ పిడికెడు బియ్యం పోగేసి..:

పాలవరపు శాంత, సేవాసమితి సభ్యురాలు



సత్యసాయి సమితి మహిళా విభాగ్‌లో యాభై మంది సభ్యులున్నారు. ప్రతి ఒక్కరూ రోజూ తమ ఇంట్లో అన్నం వండే ముందు పిడికెడు బియ్యం తీసి నిల్వచేస్తాం. ఇలా పోగైన బియ్యం పాత్రను మేం 'అమృత కలశం'గా పిలుస్తాం. ఈ బియ్యాన్ని ఒకచోట చేర్చి పౌష్టికాహారం తయారుచేసి అల్పాహారంగా అందజేస్తున్నాం.

రోజూ మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించాం:

దేవరశెట్టి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు, సత్యసాయి సేవా సంస్థలు



మా సంస్థ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. నకిరేకల్ ప్రభుత్వ వైద్యశాలలో రోగుల సహాయకులకు రోజూ మధ్యాహ్నం భోజనం అందించే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టాలని నిర్ణయించాం. మిర్యాలగూడలో మహిళలకు ఉచిత కట్టు శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నాం. పేదలకు సేవచేయడంతోపాటు ఆధ్యాత్మిక భక్తిభావం, నైతిక, మానవ విలువలపై అవగాహన కల్పిస్తున్నాం.

బాల మేధావులు..భళా



- వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రతిభ
- దక్షిణ భారత సైన్స్‌ఫెయిర్‌కు ఏనుబాముల విద్యార్థి ఎంపిక

గ్రామీణ విద్యార్థుల్లో నైపుణ్యతకు కొదవలేదని రుజువవుతూనే ఉంది. పల్లె వాతావరణంలో తిరుగాడే చిన్నారులు మట్టిలో మాణిక్యాలుగా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. డిసెంబర్ 10 నుంచి 12 వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన 45వ వైజ్ఞానిక ప్రదర్శనలో ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వినూత్నమైన ఆవిష్కరణలు చేసి జిల్లా అధికారుల ప్రశంసలు పొందారు. ఏనుబాముల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎండీ. జావిద్ తమ ఉపాధ్యాయుడు గిరిప్రసాద్ సహకారంతో తయారు చేసిన 'వర్షం నుంచి ధాన్యం గింజలను కాపాడుట, ఏకరీతిలో ఆరబెట్టుట' అనే ఆవిష్కరణ జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి, అక్కడి నుంచి దక్షిణ భారతదేశ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికై గ్రామీణ విద్యార్థుల్లో ప్రతిభకు తార్కాణంగా నిలిచింది.

– ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే

అట్టముక్కలతో జేసీబీ

ఏనుబాముల ఉన్నత పాఠశాలకే చెందిన 10వ తరగతి విద్యార్థులు కె. వంశీ, ఎండీ. గౌస్‌లు తక్కువ వ్యయంతో పనిచేసే జేసీబీ యంత్రాన్ని తయారు చేశారు. ఎటువంటి పెట్టుబడి లేకుండా పాఠశాల ఆవరణలో దొరికిన అట్టముక్కల ఆధారంగా ఈ యంత్రాన్ని తయారు చేసి తమ ప్రతిభను చాటారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచారు. వీరికి ఎస్జీటీ ఉపాధ్యాయుడు ప్రకాశం సహకారం అందించారు.


కాస్ట్ జేసీబీని ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయుడు

రైతులకు దన్ను..

ఏనుబాముల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎండీ. జావిద్ పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు సీహెచ్. గిరిప్రసాద్ ప్రోత్సాహంతో వర్షం నుంచి ధాన్యం గింజలను కాపాడుట, ఏకరీతిలో ధాన్యాన్ని ఆరబెట్టే యంత్రాన్ని రూపొందించి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు. వ్యవసాయక భారత దేశంలో రైతులు అకాల వర్షాలకు తాము పండించిన పంట తడిసిపోయి మద్దతు ధర పొందక తీవ్రంగా నష్టపోతున్నారు. జావిద్ తయారు చేసిన ఆవిష్కరణ ద్వారా ధాన్యం తడవకుండా చక్కగా ఆరబెట్టవచ్చు. ఈ ప్రదర్శన డిసెంబర్ 21 నుంచి 23 వరకు వరంగల్ అర్బన్ జిల్లా మడికొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విజ్ఞానశాస్త్ర ప్రదర్శన(సైన్స్‌ఫెయిర్)లో ప్రథమ స్థానంలో నిలిచి దక్షిణ భారత దేశ సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైంది. రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుడు కిషన్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ శేషుకుమారి, వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలిలతో జావిద్ శభాష్ అనిపించుకొని ప్రశంసా పత్రాన్ని, బహుమతి పొందారు. జనవరి 8 నుంచి దక్షిణభారత స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ఈ యంత్రాన్ని ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు.


'వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడి, ఆరబెట్టే యంత్రం'తో విద్యార్థి జావిద్, ఉపాధ్యాయుడు గిరిప్రసాద్

ఎత్తుకు తగిన బరువు కొలిచారు

ఆత్మకూర్(ఎస్) ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదివే నారగాని అఖిల, ఉప్పుల మాధవి భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు హరికృష్ణ సహకారంతో వయస్సు, ఎత్తుకు తగ్గ బరువును కొలిచే యంత్రాన్ని రూపొందించారు. చిన్నారుల ప్రదర్శన జిల్లా విద్యాశాఖాధికారుల ప్రశంసలు పొందింది. నిరంతరం నూతన ఆవిష్కరణలపై ఆసక్తి ఉంటుందని, మరిన్ని మెరుగైన ప్రదర్శనలు రూపొందిస్తామని చిన్నారులు చెబుతున్నారు.


ఎత్తుకు తగ్గ బరువును సూచించే యంత్రంతో విద్యార్థినులు, ఉపాధ్యాయుడు

రోడ్డు ప్రమాదాలను నివారించాలని..

తుమ్మలపెన్‌పహాడ్ ఉన్నత పాఠశాలకే చెందిన 9వ తరగతి విద్యార్థి టి.తరుణ్, 7వ తరగతి చదువుతున్న గోపికృష్ణ సెన్సార్ వాహనాన్ని తయారు చేశారు. ఉపాధ్యాయుడు వై.మధుసూదన్‌రెడ్డి గైడ్‌గా వ్యవహరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ఈ సెన్సార్ వాహనం ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలిపారు.


సెన్సార్ వాహనంను చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయుడు

తక్కువ ఖర్చుతో డిజిటల్ పాఠాలు

తుమ్మలపెన్‌పహాడ్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదివే విద్యార్థులు సింపుల్ ప్రొజెక్టర్‌ను తయారు చేశారు. సైన్స్ ఉపాధ్యాయుడు జి. రాంరెడ్డి సలహాలు అందించారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి కొనే ప్రొజెక్టర్ కన్నా తక్కువ ఖర్చుతో తయారు చేసిన దీనితోనూ విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించవచ్చని తెలిపారు.



సింపుల్ ప్రొజెక్టర్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయుడు



చెరుకుపల్లిలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

వాలీబాల్‌లో మెరికలు

- రాష్ట్ర, జిల్లా జట్లలో రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులు
- జాతీయ స్థాయి పోటీల్లో ప్రవీణ్ ప్రతిభ

చెరుకుపల్లి(కేతేపల్లి), న్యూస్‌టుడే:

దేహదారుఢ్యం పెంపొందడంతోపాటు మానసిక ప్రశాంతత, మనో ఉల్లాసాన్ని కలిగించే క్రీడల్లో మేటితనం కోసం నిత్యసాధన చేస్తున్నారు చెరుకుపల్లి గ్రామ విద్యార్థులు. పాఠశాలలో చదువుకుంటూనే అరకొర వసతుల నడుమ రోజూ ఉదయం, సాయంత్రం వాలీబాల్ క్రీడలో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సొంతం చేసుకుంటున్నారు. ఈ ఏడాది జిల్లాలో జరిగిన పోటీల్లో అండర్-16 బాలుర విభాగంలో జిల్లాస్థాయిలో చెరుకుపల్లి పాఠశాల జట్టు ప్రథమ బహుమతిని గెలుపొందింది. అండర్- 14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. ఇటీవల నల్గొండలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లోనూ చెరుకుపల్లికి చెందిన విద్యార్థులు ఆరుగురు తమ సత్తాచాటి పతకాలు సొంతం చేసుకున్నారు.

జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో...

చెరుకుపల్లి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నిరంతర సాధనతో రాష్ట్ర, జిల్లా జట్లలో స్థానం సంపాదించి జాతీయ, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతేడాది మే నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన 61వ జాతీయ స్కూల్ గేమ్స్‌లో ఇక్కడి విద్యార్థి నకిరేకంటి ప్రవీణ్ రాష్ట్ర జట్టు తరపున ఆడారు. ఆ పోటీల్లో ప్రవీణ్ సత్తా చాటడంతో వ్యక్తిగత గుర్తింపు, ప్రశంసాపత్రాన్ని దక్కించుకున్నారు. బంటు రాణి అండర్-16 విభాగంలో నిజామాబాద్ జిల్లా వేల్పూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుతరుపున ఆడింది. ఆపోటీలలో జిల్లా జట్టుకు ద్వితీయ స్థానం దక్కింది. గుడపూరి అనూష ఆదిలాబాద్‌లో నవంబరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలలో జిల్లా జట్టు తరపున ఆడారు. ఆమెను జిల్లా ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికచేసి జ్ఞాపిక అందజేశారు. ఎం.శివ జిల్లా జట్టు తరపున మహబూబాబాద్ జిల్లా కొరవిలో నవంబరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు.


జిల్లా ద్వితీయ బహుమతిని అందుకుంటున్న బాలికలు

క్రీడాకారులను ప్రోత్సహించాలి:

–గుడపూరి అనూష, తొమ్మిదో తరగతి



గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో ఆటలు ఆడే విద్యార్థులకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహాన్ని అందించాలి. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే సమయంలో దుస్తులు, బూట్లు లేక ఇబ్బంది పడుతున్నాం. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులు పోటీలకు వెళ్లే సమయంలో ఖర్చులకు డబ్బులు ఇచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారు.

వాలీబాల్‌లో ఎదగడమే లక్ష్యం:

–నకిరేకంటి ప్రవీణ్



వాలీబాల్ ఆటపై నాకు చాలా ఆసక్తి ఉంది. రోజూ సాధన చేస్తాను. వాలీబాల్‌లో ప్రతిభ చూపించి మంచి సెట్టర్‌గా ఎదగడమే నా లక్ష్యం. ఈ క్రీడలో జాతీయ జట్టుకు ఆడటం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆటతో పాటు మంచిగా చదువుకొని భవిష్యత్తులో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేయాలని లక్ష్యంగా ఎంచుకున్నాను.

వాలీబాల్‌కు పుట్టినిల్లు...

బంటు మహేందర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు



చెరుకుపల్లి గ్రామం 1997 నుంచి వాలీబాల్‌కు పుట్టినిల్లుగా మారింది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అన్ని క్రీడల కంటే ఎక్కువగా వాలీబాల్ ఆడుతారు. పాఠశాలను వదిలి వెళ్లిన తర్వాత కూడా ఇదే పాఠశాల మైదానంలో వాలీబాల్ సాధన చేస్తారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులకు అయ్యే ఖర్చులు ఇస్తున్నాను. గ్రామం ఆధ్వర్యంలో ఇక్కడి యువజన జట్టు జిల్లాలోని తుంగతుర్తి, అన్నారం, నెమ్మికల్, పాతర్లపహాడ్, ఎర్సికొత్తపల్లి, నాగారం, జాజిరెడ్డిగూడెం, ఎండ్లపల్లి తదితర ప్రాంతాలలో జరిగిన పోటీలలో సత్తాచాటి బహుమతులు దక్కించుకున్నాం.

పోటీలలో 25 మంది...:

ఎస్.యాదయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు, చెరుకుపల్లి



ఇప్పటివరకు చెరుకుపల్లి గ్రామానికి చెందిన ఇరవై ఐదుమంది క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. ఎన్.ప్రవీణ్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకం సాధించారు. బి.రాణి, జి.అనూష, ఎం.నరేష్, ఉపేందర్, బి.మాధవి, ఎం.శివ రాష్ట్ర స్థాయి తలపడుతున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో వేసవిలోనూ శిక్షణ ఇస్తున్నాం.

22 నుంచి పులుల గణన

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: అటవీ ప్రాంతంలో ఈనెల 22 నుంచి పులుల గణన నిర్వహిస్తున్నట్లు అటవీశాఖ సీసీఎఫ్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం కుటుంబ సభ్యులతో నాగార్జునసాగర్‌కు చేరుకున్నారు. సాగర్‌కు చేరుకున్న ఆయనకు నల్గొండ డీఎఫ్‌వో శాంతరాం, సాగర్ అటవీశాఖ డివిజనల్ అధికారి రవి, రేంజర్ భవానీశంకర్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన అటవీశాఖ లాంచీ ద్వారా నాగార్జునకొండ, చాకలిగట్టు తదితర



లాంచీ స్టేషన్ వద్ద అటవీశాఖ సీసీఎఫ్ వినోద్‌కుమార్, తదితరులు

ప్రాంతాలను సందర్శించారు. ఈనెల 22నుంచి 28వ తేదీ వరకు దేశవ్యాప్తంగా పులుల గణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగర్ ప్రాంతంలోని అటవీప్రాంతంలోని కొన్ని ప్రదేశాలలో ఎకో టూరిజం అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు తెలిపారు. గురువారం సాగర్ డివిజన్ పరిధిలోని పలు అటవీ ప్రాంతాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సెక్షన్ అధికారి మంగ్తానాయక్, బీటాఫీసర్లు అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

నీటి విడుదల రెండు రోజులు పొడిగింపు

మిర్యాలగూడ పట్టణం, న్యూస్‌టుడే: సాగర్ ఎడమ కాల్వ పరిధిలో వారబందీ విధానంలో కొనసాగుతున్న రెండో దశ నీటి విడుదలను అదనంగా రెండు రోజుల పాటు పొడిగిస్తున్నట్లు ఎన్నెస్పీ ఎస్ఈ నర్సింహ, ఈఈ నాగేశ్వర్రావులు తెలిపారు. ఎడమకాల్వ పరిధిలో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయనే ఆయకట్టు రైతుల విన్నపం మేరకు, సాగర్ ప్రాజెక్టు సీఈ సునీల్ ఈనెల 5తో ముగియనున్న వారబందీ గడువును మరో రెండు రోజుల పాటు పొడిగిస్తూ గురువారం రాత్రి ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. సీఈ ఆదేశాల మేరకు వరినాట్లు జరుగుతున్న మేజర్ల పరిధిలో మాత్రమే అదనపు నీటి విడుదల జరుగుతుందని, మిగతా మేజర్లకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

మయన్మార్ దేశస్థునికి జైలు

నల్గొండ లీగల్ న్యూస్‌టుడే: మయన్మార్ దేశం నుంచి భారత దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన నేరానికి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ నల్గొండ జిల్లా ప్రత్యేక ఎక్సైజ్ న్యాయస్థాన ఇన్‌చార్జి న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలిలా ఉన్నాయి. మయన్మార్ దేశానికి చెందిన సైపుల్లా ఎటువంటి పాస్‌పోర్ట్ విసాలు లేకుండా అక్రమంగా భారత దేశంలోకి ప్రవేశించాడు. హైదరాబాద్‌కు చేరుకొని అక్కడ చదువు పేరిట తలదాచుకున్నాడు. అనంతరం నల్గొండ రైల్వే స్టేషన్‌లో నేరస్థుడు పని నిమిత్తం దిగగా అక్కడ తనిఖీలలో పోలీసులు అనుమానించి అరెస్టు చేశారు. వారి విచారణలో తాను మయన్మార్ దేశం నుంచి అక్రమంగా ప్రవేశించానని నేరాన్ని తెలపటంతో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై వీడి ఆర్‌ఎల్ ప్రసాద్ దర్యాప్తు ముగించి పాస్ పోర్ట్ చట్టప్రకారం అతనిపై ఛార్జిషీటును కోర్టులో దాఖలు చేశారు. న్యాయస్థాన విచారణలో సైపుల్లాపై నేర నిర్ధారణ కావటంతో రెండేళ్ల జైలుశిక్ష న్యాయమూర్తి విధించారు.

ప్రతి పక్షాలు కనుమరుగు: చాడా

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో ప్రతి పక్షాలు కనుమరుగవుతాయని తెరాస రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యుత్తు శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిల కృషితో మూడేళ్లలో రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇవ్వడం సాధ్యమైందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం రైతులకు ఇవ్వని ఫలాలు తెలంగాణ రాష్ట్రం ఇస్తుందని చెప్పారు. నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు సొంత గ్రామంలో జరుగుతున్న ఉదయ సముద్రం ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రాజెక్టుల నిర్మాణానికి చేస్తున్న కృషిని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెరాస నాయకులు పోలె వెంకటాద్రి, షబ్బీర్ అలీ, ముక్కాము వెంకన్న, పోలోజు వెంకటాచారి, బి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్ పెంచాలి

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో నూతన ఏడాది కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ కులాలకు పదెకరాల భూమి, భవన నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, నాయకులు కంది సూర్యనారాయణ, కాసోజు విశ్వనాథం పాల్గొన్నారు.

ఉపాధి కల్పన నమోదుకు ప్రత్యేక వెబ్‌సైట్

ప్రకాశంబజారు(నల్గొండ), న్యూస్‌టుడే: నూతన ఉపాధి కల్పన (ఎంప్లాయిమెంట్) నమోదు, రెన్యూవల్‌కు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసినట్లు ఉపాధి కల్పనా అధికారి అక్బర్ హబీబ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి యువకులు www.employment.telangana.gov.in వైబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

అంతర్గత పైపులైను పనులు పూర్తయ్యేనా..!



చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పునాదికే పరిమితమైన ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు నిర్మాణం

- గ్రామాల్లో ముందుకురాని గుత్తేదారులు
- జిల్లాలోని 1,691 గ్రామాల్లో 2,700 కి.మీ మేర పైపులైన్ల ఏర్పాటు

చండూరు, న్యూస్‌టుడే :

మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికీ నల్లా ఇచ్చేందుకు ప్రభుత్వం ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల లోపల ఇంట్రా విలేజ్ (గ్రామీణ అంతర్గత) పైపులైన్ల ఏర్పాటు చేపట్టింది. జిల్లాలో ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వం మరోవైపు జూన్ నాటి కంటే ముందే నీటిని అందిస్తామని ప్రకటిస్తోంది. కాని క్షేత్రస్థాయిలో మాత్రం పనులు ఎంత మాత్రం ముందుకు సాగటం లేదు. అసలు పది శాతం కూడా పనులు నేటికీ ప్రారంభం కాలేదు. దీనికి తోడు అనుసంధానంగా ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్మాణం కూడా అనుకున్నంత వేగం పుంజుకోవడం లేదు. పైపులైన్ల ఏర్పాటు, ట్యాంకుల నిర్మాణానికి అధికారులు టెండర్లు పిలుస్తున్నప్పటికీ లాభం తక్కువగా ఉండటంతో గుత్తేదారులు పెద్దగా ముందుకు రావడం లేదని తెలుస్తోంది. అయినా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం జూన్ నాటికి పనులు పూర్తి చేసి తీరుతామంటున్నారు.

ఇదీ పరిస్థితి

మిషన్ భగీరథ కింద జలాశయాల నుంచి గ్రామాల వరకు నీటిని చేర్చేందుకు పెద్ద ట్యాంకులు, పైపులైన్లను ఏర్పాటును ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించి చేయిస్తోంది. ఇక గ్రామాల వరకు వచ్చిన నీటిని ట్యాంకుల్లో నిల్వ చేసి గ్రామాల్లోని ఇంటింటికీ పంపించేందుకు పైపులైన్ల ఏర్పాటు అవసరపడింది. దీంతో ప్రభుత్వం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు బాధ్యతలను అప్పగించింది. గ్రామాల్లో ఇప్పటికే గ్రామ పంచాయతీ పైపులైన్లు ఉన్న వాటిని మినహాయించి కొత్తగా అవసరపడే ప్రాంతాలను, గ్రామాలను గుర్తించారు. జిల్లాలో 1,691 గ్రామాలలో 2,700 కి.మీ మేర పైపులైను ఏర్పాటు చేయాల్సిందిగా గుర్తించారు. నెలలు గడుస్తున్నా పదిశాతం మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. చాలా వరకు గ్రామాల్లో గుత్తేదారులు ముందుకు రావడం లేదు. మునుగోడు డివిజన్‌లో 208 గ్రామాలలో 450 కి.మీ మేర పైపులైను వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు పలివెల, చండూరు, గొల్లగూడెం, దోనిపాముల, అంగడిపేట, మేటి చందాపురం, ఈదులగూడ, నర్సింహులగూడెం, చినమాందారం గ్రామాల్లో టెండర్లు పూర్తై పైపులైన్లు గ్రామాలకు చేరుకున్నాయి. అలాగే 1,492 ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులు నిర్మించాల్సి ఉండగా ఇప్పటి వరకు 60శాతం మాత్రమే పురోగతిలో ఉన్నాయి. మిగిలిన వాటిని ప్రారంభించేందుకు ప్రక్రియను వేగవంతం చేసినట్లుగా అధికారులు చెబుతున్నారు.



దోనిపాముల గ్రామంలో ఓ చోట భద్రపరిచి ఉన్న పైపులు

ఆసక్తి చూపని గుత్తేదారులు

ప్రభుత్వం ఎక్కడ టెండర్లు పిలిచినా పెద్ద ఎత్తున వచ్చే గుత్తేదారులు గ్రామాల్లో చేపట్టే ఇంట్రా విలేజ్ పైపులైను పనులకు మాత్రం ముందుకు రావడం లేదు. పనుల్లో లాభాలు పెద్దగా లేకపోవడమే కారణంగా తెలుస్తోంది. పైపులను ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. వాటిని ఒక మీటరు లోతు, ఒక మీటరు పొడవు తవ్వినందుకు గాను రూ.150 చెల్లించడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సీసీ రోడ్లు ఉన్న వీధుల్లో పైపులైను పట్టే మేర సీసీ తొలగించాల్సి ఉంటుంది. మనుషుల ద్వారా లేదా జేసీబీ సాయంతో తవ్వించేందుకు వీలు ఉంటుంది.

జూన్ నాటికి లక్ష్యం చేరుతాం :

పాపారావు, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, నల్గొండ

ట్యాంకుల నిర్మాణం లేని గ్రామాల్లో ముందుగా పైపులైన్ల ఏర్పాటును చేపట్టడం జరుగుతోంది. ట్యాంకుల నిర్మాణం పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో పైపులైన్ల నిర్మాణం పూర్తి చేస్తాం. మాకు జూన్ వరకు గడువు ఉంది. గుత్తేదారులు ముందుకు రాని మాట వాస్తవమే. అయినా తగిన చర్యలు తీసుకొని గడువులోపున పూర్తి చేసే దిశగా ముందుకు పోతున్నాం.

భర్త ఇంటి ఎదుట రెండో భార్య నిరసన

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: మొదటి భార్యకు ఆరోగ్యం బాగా లేదని, తనను ప్రేమతో చూసుకుంటానని మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకుని ఏడాది తర్వాత ఆదరించడం లేదని ఓ మహిళ భర్త ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఘటన గురువారం నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా కేంద్రానికి చెందిన ఎస్‌కే. బాష-ప్యారీజ దంపతుల కుమార్తె షమీనను ఆమె తల్లిదండ్రులు సరిగ్గా చూసేవారు కాదు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన ఖరీముల్లాతో పదేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి వారిద్దరూ సహజీవనం చేశారు. వారికి ఇద్దరు కుమారులు జన్మించారు. బతుకు తెరువు కోసం ఏడేళ్ల క్రితం కొండమల్లేపల్లి మండలకేంద్రానికి వచ్చి జీవనం సాగిస్తున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న రెండో భార్య షమీన

ఏడాది క్రితం ఖరీముల్లా అనారోగ్యంతో బాధపడగా స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుడైన షకూర్‌తో వైద్యం చేయించారు. ఈ క్రమంలో షకూర్ తరచూ తమ ఇంటికి వచ్చేవారని, అతనితో తాను చనువుగా ఉండటాన్ని గమనించిన ఖరీముల్లా తనను, పిల్లలను వదిలి వెళ్లిపోయారని షమీన తెలిపారు. తనను, పిల్లలను బాగా చూసుకుంటానని తెలపడంతో గతేడాది ఏప్రిల్‌లో షకూర్ నివాసంలోనే ఆయన మొదటి భార్య ఇంట్లో లేని సమయంలో పెద్దల సమక్షంలో షకూర్ తనను వివాహమాడినట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల మొదటి భార్యకు కుమారుడు పుట్టడంతో షకూర్ తమను ఆదరించటం లేదని వివరించారు. షకూర్ తనను రెండో భార్యగా స్వీకరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆయన ఇంటి ఎదుట నిరసనకు దిగినట్లు పేర్కొన్నారు. షమీన ఫిర్యాదు మేరకు నెల క్రితమే షకూర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.శంకర్‌రెడ్డి తెలిపారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ 3194 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం ప్రకటన చేసినా నేటికీ అమలు జరగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిరాల శ్రీనివాస్, సంఘం నాయకులు కొండపల్లి శ్రీతన్, వేణుగోపాల్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బైరబోయిన బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

నాంపల్లి, న్యూస్‌టుడే : బాలికను లైంగికంగా వేధించిన ఘటనలో యువకుడిపై గురువారం నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన మారెపల్లి గణేశ్ అదే గ్రామానికి చెందిన పదిహేనేళ్ల బాలికను కొంతకాలంగా లైంగికంగా వేదిస్తున్నాడు. ఈ నెల 1న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మరోసారి లైంగిక వేదింపులకు పాల్పడ్డాడు. అదే సమయంలో బాధితురాలి సోదరుడు ఇంట్లోకి రావడంతో అతడిని తోసుకొని నిందితుడు పరారయ్యాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బాధితురాలితో కలిసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరాజు తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో ఆరు నెలల జైలు

నల్గొండ లీగల్, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ ప్రత్యేక సంచార న్యాయస్థాన న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. నకిరేకల్ పట్టణానికి చెందిన అంతయ్య, అదే పట్టణానికి చెందిన ఫిర్యాదుదారుడు చౌగోని లక్ష్మణ్ వద్ద రూ.2.50లక్షలు అప్పుగా తీసుకుని 2014 ఏప్రిల్ 25న ప్రామిసరీ నోటు రాసి ఇచ్చాడు. అప్పు తీర్చే నిమిత్తం నేరస్తుడు రూ.2.50లక్షల చెక్కును 2015 ఫిబ్రవరి 4న ఇవ్వగా, బ్యాంకులో చెల్లకపోవడంతో ఫిర్యాదుదారుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. నేరనిర్ధారణ కావటంతో ఆదిమళ్ల అంతయ్యకు ఆరు నెలల జైలుశిక్ష న్యాయమూర్తి విధించారు. ఫిర్యాదుదారునికి మొత్తం డబ్బును నెలరోజుల్లో చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

సాగర్ సమాచారం



నాగార్జునసాగర్, న్యూస్‌టుడే

సాగర్ జలాశయ నీటిమట్టం: **539.80 అడుగులు**
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల: **7,258 క్యూసెక్కులు**
కుడి కాల్వద్వారా నీటి విడుదల: **9,138 క్యూసెక్కులు**
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల: **నిల్**
సాగర్ జలాశయానికి నీటిరాక : **2,444 క్యూసెక్కులు**
శ్రీశైలం జలాశయ నీటిమట్టం : **869.60 అడుగులు**
శ్రీశైలం జలాశయానికి నీటిరాక : **నిల్**
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల : **2,200 క్యూసెక్కులు**
సాగర్ జలాశయం నుంచి పూర్తి నీటి విడుదల: **19,347**

ఆయకట్టు కింద ముమ్మరంగా యాసంగి వరినాట్లు

జట్టుకట్టి... నారుపెట్టి



నాటువేసేందుకు మడిని చదును చేస్తున్న రైతులు



నాట్లువేసే పనిలో మహిళలు

ప్రతీ ఏడు వరదనీటితో కళకళలాడుతోంది శాలిగౌరారం ప్రాజెక్టు. ఆయకట్టు కింద ఏడువేల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టు కింద యాసంగి వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ప్రాంతలో వ్యవసాయాధారిత కుటుంబాలే అధికంగా ఉండడంతో రైతులు, మహిళా కూలీలు గత పది రోజులుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మహిళా కూలీలు, యువకులు తెల్లవారుజామునే సద్దులు కట్టుకొని నాట్లు వేసేందుకు పొలాలకు చేరుకుంటున్నారు.

– శాలిగౌరారం, న్యూస్‌టుడే



నారు తీస్తూ..



ఆయకట్టు కింద పచ్చగా.. వరినాట్ల సందడి..

తపాలా బిళ్లల సేకరణకు ప్రోత్సాహం

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

ఉపకార వేతనాలకు తపాలాశాఖ శ్రీకారం

ఈ నెల 7న విద్యార్థులకు పరీక్ష

తపాలా శాఖ అనగానే ఉత్తరాలు, మనీయార్డర్లు అనే భావన ఉండేది. శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పులు ప్రైవేట్ రంగంలో కొరియర్ వ్యవస్థ, చరవాణిలు, కంప్యూటర్లు, మెయిల్‌ల వినియోగం పెరిగిపోవటంతో తపాలాశాఖ తన ప్రభావాన్ని కోల్పోయింది. తిరిగి పూర్వవైభవం తేవటానికి, సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ముందుకుసాగుతోంది. పలు పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చుతుంది. దీంతో పాటు తపాలాశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్రోద్యమం, గాంధీ, నెహ్రూ లాంటి మహనీయులతోపాటు చరిత్ర, వివిధ రంగాలలో కృషి చేసిన వారిపై ప్రపంచ తెలుగు మహాసభలు, పుష్కరాలు ఇలా పలు సందర్భాలలో తపాలా బిల్లలను విడుదల చేస్తోంది. ఈ విషయంపై చాలా మందికి, ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన ఉండదు. స్టాంపుల సేకరణపై విద్యార్థులను ప్రోత్సహించటానికి కేంద్ర ప్రభుత్వం 2017లో దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన పథకాన్ని తీసుకొచ్చింది.

దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన

విద్యార్థులను తపాలా బిల్లల సేకరణకు ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా స్టాంపుల సేకరణతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయనున్నారు. దేశవ్యాప్తంగా ఈ పథకం అమలు చేస్తున్నారు. దీని ద్వారా 1160 మంది విద్యార్థులు లబ్ధిపొందనున్నారు. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు (ప్రభుత్వ గుర్తింపు) పాఠశాలల్లో 6, 7, 8, 9 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశం కల్పించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో తరగతి నుంచి పదిమంది విద్యార్థుల చొప్పున మొత్తం 40 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనాలు అందించాలని నిర్ణయించారు.



నల్గొండ ప్రధాన తపాలా శాఖ కార్యాలయం

విద్యార్థులకు మంచి అవకాశం:

కృష్ణారావు, నల్గొండ డివిజన్ తపాలా శాఖ పర్యవేక్షకులు

దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉప



యోగపడుతుంది. తపాలా బిల్లలపై అవగాహన కలగటంతోపాటు ఎంపికైన విద్యార్థికి నెలకు రూ.500ల చొప్పున 12 నెలల పాటు చెల్లిస్తాం. విజ్ఞానం పెరుగుతుంది. పరీక్షకు 230 మంది దరఖాస్తులు చేశారు. నల్గొండలో 7న నిర్వాహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశాం.

విద్యార్థుల ఎంపిక

దీన్‌దయాళ్ పథకం కింద ఎంపికకు తొలి దశలో 50 మార్కుల రాతపరీక్ష ఉంటుంది. ఇందులో ఉత్తీర్ణులైన వారిని 1:4 నిష్పత్తి ప్రకారం రెండో దశలో 16 తపాలా బిల్లల సేకరణతోపాటు తపాలాశాఖ ఇచ్చిన ప్రాజెక్టును తయారు చేసి సమర్పించాల్సి ఉంటుంది. దీంతోపాటు వారు చదువుతున్న తరగతిలో చూపిన ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.500ల చొప్పున 12 నెలల పాటు ఉపకార వేతనాల కింద అందిస్తారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా కమిటీని ఏర్పాటు చేశారు.

నల్గొండ జిల్లాలో 230 దరఖాస్తులు

దీన్‌దయాళ్ స్పర్శ్ యోజనకు సంబంధించి దరఖాస్తుల గడువు డిసెంబరు 29కి ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 7వేల దరఖాస్తులు రాగా నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో 230 దరఖాస్తులొచ్చాయి. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు తపాలాశాఖ కార్యాలయంలో రూ.200తో పిలాటెలి డిపాజిట్ కింద తల్లి దండ్రులతో కలిసి సంయుక్తంగా ఖాతాను తీస్తారు. ఇందుకు గాను తపాలా శాఖ వారికి రూ.150ల విలువగల వివిధ రకాల స్టాంపులను అందిస్తుంది. కొత్తగా వచ్చిన వాటితోపాటు పురాతన తపాలా బిల్లలను పంపిస్తుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 7న నల్గొండలోని అల్ఫా పాఠశాలలో పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షలో కరెంట్ అఫైర్స్, చరిత్ర, సైన్స్, జాగ్రఫి, పిలాటిలి అంశాలు ఉంటాయి. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు ఏడాది ఉపకార వేతనం అందిస్తారు. తిరిగి ఎంపికకు వచ్చే సంవత్సరం మరోసారి నిర్వహించే ప్రక్రియలో పాల్గొనాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఎంపిక కొనసాగుతుంది.

గోదావరి- కావేరి ప్రాజెక్టుతో నల్గొండకు నష్టం

తుపాకులగూడెం ప్రాజెక్టుతో మేలు

నల్గొండ పురపాలిక, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) గోదావరి నదిపై ప్రతిపాదించిన గోదావరి-కావేరి ప్రాజెక్టుతో ఉమ్మడి నల్గొండకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం నల్గొండలో నీటిపారుదలశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల మావేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడుకు గోదావరి నీటిని తరలించుకుపోయేందుకు కేంద్ర ప్రభుత్వం అక్కెనపల్లి నుంచి నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్‌కు అక్కడి నుంచి నిత్యం 2.2 టీఎంసీల చొప్పున సోమశిల ప్రాజెక్టుకు తరలించుకుపోయేందుకు ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తుందన్నారు. దీని ద్వారా నల్గొండ జిల్లాలో 3.8 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగితే సుమారు 50వేల ఎకరాలు ప్రాజెక్టు భూసేకరణ కింద కోల్పోవాల్సి వస్తుందన్నారు. గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్రం చేపట్టిన తుపాకులగూడం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి రెండు ఎత్తిపోతల ద్వారా వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల పరిధిలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చున్నారు. సాగునీరు సరఫరా చేయడంతోపాటు కావేరి వరకు నీటిని తరలించే అవకాశం ఉందన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని కోరారు. సమావేశంలో విశ్రాంత ఇంజినీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్యాంప్రసాద్

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేశ్‌కుమార్

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఎన్జీ)లో గురువారం కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిజ్ఞాస జిల్లాస్థాయి ప్రతిభా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఉమేశ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనాసక్తి ప్రోత్సహించేందకు జిజ్ఞాస కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. పోటీల్లో పాల్గొనడం ద్వారానే తమలోని ప్రతిభ వెలుగులోకి వస్తుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులను బృందాలుగా చేసి పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.నాగేందర్‌రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు రమేశ్, అలివేలు మంగమ్మ, రవీందర్, రహత్‌ఖాన్, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమేశ్‌కుమార్

మాదిగలపై సీఎం నిరంకుశ వైఖరి

భువనగిరి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని అణిచి వేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వేముల అశోక్ ఆరోపించారు. గురువారం చంచల్‌గూడ జైలులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను పరామర్శించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణను గత పదిహేను రోజుల్లో రెండు సార్లు అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించడం దారుణమన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చొరవ తీసుకొని అఖిల పక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, బిల్లు ఆమోదం పొందేలా చర్య తీసుకోవాలన్నారు.

BANK EXAMS

REASONING

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?



Writer:

G.Shashi Kumar

Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The code for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

ప్రతిభ

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం 3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ.1526-1857 2) క్రీ.శ.1206-1526 3) క్రీ.శ.1605- 1857 4) క్రీ.శ.1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి 3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం 3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ 3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్ 3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ.1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి 3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం 3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్ 3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు 3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని 3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజిలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్ 3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్ 3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ 3) మహ్మద్ బీన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్ 3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిస్తి 2) సలీం 3) రాజా బీర్బల్ 4) భైరాంఖాన్

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి 3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్ 3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ 3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్ 3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్ 3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాబాయ్ 3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్ 3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్ 3) జహంగీర్ 4) షాజహాన్


29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్ 3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్ 3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్ 3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్ 3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ 3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్ 2) ఉస్తాద్ ఉమర్ 3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్ 3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్ 3) భైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్ 3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం 3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్ 3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ 3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం 3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్ 3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్ 3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌బాయ్ భవనం 3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ 3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్ 3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్ 3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు 3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర 3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలికుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్ 3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరణ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు 3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్ 3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్ 3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు


1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్
honor - ఆనర్





కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


కనుక్కోండి!



పూర్తి చేస్తారా?



గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి



మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌విఇఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
- ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.



మునుగోడు తహసీల్దారు కార్యాలయంలో దస్త్రాలను పరిశీలిస్తున్న నల్గొండ ఆర్డీవో వెంకటాచారి

పకడ్బందీగా భూ దస్త్రాల నవీకరణ

మునుగోడు, న్యూస్‌టుడే : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ భూ దస్త్రాల నవీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని నల్గొండ ఆర్డీవో వెంకటాచారి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ సర్వేకు సంబంధించిన దస్త్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నల్గొండ డివిజన్ పరిధిలోని 5,70,899 ఎకరాల భూమి ఉండగా 5,35,681 ఎకరాలకు సంబంధించి సమస్య లేకుండా పరిష్కరించినట్లు తెలిపారు. మునుగోడు మండలంలోని 53 వేల ఎకరాలు ఉండగా 1,144 ఎకరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల చేపట్టిన భూ రెవెన్యూ సర్వేలో ఏ విధంగా చేశారని దస్త్రాలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దారు ప్రమీల, డీఏవో లాలు బహుదూర్, డిప్యూటీ తహసీల్దార్ జక్కుర్తి శ్రీనివాసులు, డీటీసీఎస్ ఆంజనేయులు, రామరావు, శోభన్‌బాబు, ప్రతాప్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

8 వరకు పింఛన్ల పంపిణీ

నీలగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే వివిధ రకాల పింఛన్ల పంపిణీ ఈ నెల 8వరకు పొడిగించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు తమ సమీపంలోని తపాలా కార్యాలయంలో ఈ నెల 8వ రకు తీసుకోవాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 ఢీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిపుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI — **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO SIMPLY THE BEST. — **ఉదయం:** 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్పూక్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

కడుపునిండా భోజనం

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూరగాయల పలావు
- ప్రతి శనివారం అమలుకు నిర్ణయం
- ఉమ్మడి జిల్లాలో 3 లక్షల మందికి ప్రయోజనం

అసలే పేదరికం... అందులోనూ చదువుకు నేందుకు పోయే పిల్లవాడికి అల్పాహారమో.. పొద్దున్నే ఏదైనా పెట్టి పంపించాలనే కోరిక అందరి తల్లిదండ్రులకు ఉంటుంది. కానీ ఆ వనరులు లేక చాలా మంది విద్యార్థులు ఖాళీ కడుపులతోనే బడికి వస్తున్నారన్న విషయం ఇటీవల కేంద్ర మానవ వనరుల శాఖ నియమించిన సంయుక్త సమీక్ష మిషన్ (జేఆర్ఎం) అధ్యయనంలో తేలిన విషయం అందరికి తెలిసిందే. నవంబరు, డిసెంబరు నెలల్లో ఆ మిషన్ చేసిన అధ్యయనంలో అనేక బాధాకరమైన విషయాలు వెలుగు చూడటంతో ఆగమేఘాల మీద వెంటనే పిల్లలకు మధ్యాహ్న భోజనంలోనైనా మంచి భోజనం అందించాలని నిర్ణయించింది. అందులో భాగంగా ప్రతి శనివారం కూరగాల పలావ్ పెట్టాలని నిర్ణయించి విద్యాశాఖను ఆదేశించటంతో త్వరలో అందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రతి శనివారం ఒకే రకమైన కూరగాయల పలావు కాకుండా ఆరు రకాల కూరగాయల పలావును పెట్టాలని మెనూను తయారు చేసి డీఈవోలకు పంపించారు.



హుజూర్‌నగర్, హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే:

హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ఇదీ పరిస్థితి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గత సంవత్సరం ఆరోగ్య పరీక్షల ద్వారా తెలిసింది. వీరిలో ఎక్కువ మందికి రక్తహీనత, దృష్టిలోపం, బలహీనంగా ఉండటం లాంటి జబ్బులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. దీనికి ప్రధాన కారణం పౌష్టికాహారం లభించకపోవటమేనని గుర్తించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే విషయం పలు అధ్యయనాలలో తేలినప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాల స్థాయి నుంచే పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం కూడా చేపట్టారు. పాఠశాలల్లో కూడా మధ్యాహ్న భోజన మెనూలో పలు మార్పులు తీసుకొచ్చారు. ఇంకా మార్పులు రావల్సిన అవసరం ఉందని సమీక్ష మిషన్ అధ్యయనంలో తేలింది. ఉమ్మడి జిల్లాలో 3,276 పాఠశాలలు ఉండగా అందులో దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్న వారు ఉన్నారు. వీరికి 3,099 వంట ఏజెన్సీలు, 177 ఎస్ఎంసీ కమిటీలు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలకు ఇష్టమైన ఆహారం అందించటం వల్ల కూడా పిల్లల ఆరోగ్యంతోపాటు హాజరు శాతం కూడా పెరుగుతుంది. ఇటీవలి కాలంలో వారంలో మూడుసార్లు గుడ్డు, సన్నబియ్యం లాంటివి ఇవ్వటం వల్ల హాజరు శాతం పెరిగిందని విద్యాశాఖ అధికారులే అంటున్నారు. మూడు సార్లు గుడ్డు పెట్టాలని చెబుతున్నా చాలా పాఠశాలల్లో పెరిగిన ధరలతో పెట్టటం లేదని అధికారులు గుర్తించి ప్రభుత్వానికి తెలిపారు. అయినా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం రాలేదు. అంగన్‌వాడీలకు ఇచ్చే ధరను ఇవ్వాలని ఏజెన్సీలు కోరుతున్నాయి. అంగన్‌వాడీలకు ధర పెరిగితే పెంచి తీసుకునే అవకాశం ఉంది.

అధికారులు ఏమంటున్నారంటే...

ప్రతి శనివారం కూరగాల పలావు పెట్టే దానిపై నిర్ణయం తీసుకున్నా ఇంకా విధి విధానాలు ఏమి రాలేదు. రాగానే అమలు చేస్తామని పేర్కొంటున్నారు.

ఈనాడు-ఈటీవీ **తెలంగాణ** నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

అభివృద్ధి పనుల్లో ఇంజినీర్లే కీలకం

నల్గొండ పురపాలిక, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఉమ్మడి నల్గొండ జిల్లా నీటిపారుదలశాఖ ఎస్ఈ హమీద్‌ఖాన్ అన్నారు. గురువారం స్థానిక నీటిపారుదలశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీటిపారుదలశాఖ సహాయ కార్యనిర్వాహఖ ఇంజినీర్(డిప్యూటీ ఎస్ఈ) సరికొండ రాజేంద్ర పదవీ విరమణ సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మిషన్ కాకతీయ పథకం ద్వారా సాగునీరు అందించి రైతులకు మేలు చేస్తుందన్నారు. ప్రభుత్వం లక్ష్యం, ఆశయం సాధించే దిశగా ఇంజినీర్లు పనిచేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్లు శ్రీనివాసరావు, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాంచందర్, నాగార్జున, శైలేంద్ర, ఇంజినీర్లు పాల్గొన్నారు.



రాజేంద్రను సన్మానిస్తున్న ఎస్ఈ హమీద్‌ఖాన్, ఇంజినీర్లు

వైభవంగా లతీఫ్ ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు

- గంధం ఊరేగింపులో అధికార, విపక్ష పార్టీ కార్యకర్తల నడుమ తోపులాట
- వారించిన పోలీసులు



లతీఫ్‌ఖాద్రీ ఉర్సు ఉత్సవం గంధం ఊరేగింపులో పాల్గొన్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, తదితరులు

నీలగిరి, న్యూస్‌టుడే: కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు దర్శించుకునే సయ్యద్ హజ్రత్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు గురువారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. దర్గా సంప్రదాయం ప్రకారం లతీఫ్ ఖాద్రీకి సమర్పించే గంధానికి తొలుత స్థానిక పెద్ద గడియారం చౌరస్తాలోని మదీనా మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పోలీసు శాఖ తరుపున సమర్పించే గంధాన్ని ఎస్పీ శ్రీనివాసరావు, దర్గా తరుపున సమర్పించే గంధాన్ని కలెక్టర్ డా. గౌరవ్ ఉప్పల్ తలపై మోస్తూ ఊరేగింపును ప్రారంభించారు. కళాకారుల బృందం విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, స్కౌట్ బృందం సభ్యుల ఉత్సాహభరిత ప్రదర్శనల నడుమ గంధం ఊరేగింపు కన్నులపండువగా సాగింది. పెద్ద గడియారం చౌరస్తా మీదుగా రాష్ట్రపతి రోడ్డు, ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్, నెహ్రూ గంజ్ లతీఫ్ స్వాగత ద్వారం నుంచి దర్గా గుట్టకు చేరుకుంది. గుట్ట మెట్ల వద్దకు చేరుకున్న ఊరేగింపుకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. తర్వాత దర్గా ముతవలీలు గంధాన్ని గుట్ట పైన ఉన్న దర్గా చెంతకు తీసుకెళ్లి లతీఫ్ ఖాద్రీ సమాధి వద్ద సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్డీవో వెంకటాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తెరాస నల్గొండ నియోజకవర్గ బాధ్యుడు కంచర్ల భూపాల్‌రెడ్డి, తెరాస నాయకులు చాడ కిషన్‌రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు అఫాన్ అలీ, ముతవలీలు సయ్యద్ భాషారత్ ఖాద్రీ, సమీ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



గంధం ఊరేగింపు కార్యక్రమంలో కాంగ్రెస్, తెరాస నాయకుల మధ్య తోపులాట



ఊరేగింపు ముందు ముస్లిం సోదరుల విన్యాసాలు

ఊరేగింపులో తోపులాట

లతీఫ్ ఖాద్రీ ఉర్సు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన గంధం ఊరేగింపులో స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. మజీద్‌లో పూజల అనంతరం గంధాన్ని ఎవరూ ఎత్తుకోవాలన్న అంశంపై అధికార తెరాస, కాంగ్రెస్ కార్యకర్తల నడుమ వాగ్వాదం జరిగింది. దర్గా కమిటీ ఛైర్మన్‌గా ఉన్న స్థానిక శాసనసభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలుత గంధం ఎత్తుకోవాలని కొందరు, తెరాస నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఎత్తుకోవాలని మరికొందరు పట్టుబట్టారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపుతప్పే సూచనలు గుర్తించి పోలీసులు ఇరు వర్గాలను వారించారు.

భారీగా తరలివచ్చిన భక్తులు

ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. నల్గొండ పట్టణ పరిసర ప్రాంతాలతోపాటు హైదరాబాదు, వరంగల్, తదితర ప్రాంతాల నుంచి భక్త జనం పోటెత్తారు. గంధం ఊరేగింపును తిలకించడానికి గుట్ట దారిలో బారులు తీరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దర్గా కమిటీ సభ్యు లు, మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

పానగల్, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా వివిధ పథకాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. మధ్యాహ్న భోజన, సర్వశిక్షా అభియాన్, ఆశావర్కర్లు తదితర రంగాలలో ఎంతో మంది కార్మికులు సరైన వేతనాలు లేక పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ వర్గాలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలలో పనిచేస్తున్నారన్నారు. పెట్టుబడి వర్గాలకు పెద్దఎత్తున రాయితీలు ఇచ్చే ఈ ప్రభుత్వాలు పేదలకోసం ఎందుకు నిర్ణయాలు తీసుకోరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కార్మికులకు న్యాయం చేయకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అధ్యక్షులు చిన్నపాక లక్ష్మినారాయణ, ఎండీ సలీం, ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్, సహాయ కార్యదర్శి నారబోయిన శ్రీనువాస్, దండెంపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్

సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలు

చిన్ననారాయణపురం(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం చిన్ననారాయణపురంలో గురుకుల బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ రమాదేవి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భానుప్రకాష్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి(కేతేపల్లి),న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీలత పేర్కొన్నారు. చెరుకుపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం పూలే జయంతిని టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మధు, కె.బాలాజి, అసోసియేట్ అధ్యక్షుడు బి.పాపిరెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎ.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాల తనిఖీ

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: జడ్పీ సీఈవో హనుమాన్‌నాయక్ గురువారం నార్కట్‌పల్లి మండల పరిషత్తు కార్యాలయంలో దస్త్రాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా 2015-16, 2016-17 సంవత్సరానికి సంబంధించిన దస్త్రాలను తనిఖీలు చేశారు. అనంతరం మాట్లాడుతూ తప్పులు చేస్తే చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీవో గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థన సమయం.. మనోవికాసం



వల్లాల ఆదర్శ పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

శాలిగౌరారం, న్యూస్‌టుడే: ఓవిద్యార్థి జీవితానికి బంగారు భవితనందించేవి తరగతిగదులైతే .. విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చి సమైక్యత రాగంతో సమతాభావాన్ని నింపుతుంది ప్రార్థన సమయం. ఉపాధ్యాయుల అంకితభావానికి విద్యార్థుల క్రమశిక్షణకు పాఠశాలలో ప్రథమంగా నిర్వహించే ప్రార్థన సమావేశం ఈ పాఠశాల పనితీరుకు దర్పణం పడుతుంది. విద్యార్థుల్లో సత్ప్రవర్తన, జాతిసమైక్యత, దేశభక్తి, సోదరభావాన్ని చాటే ప్రార్థన సమావేశం పాఠశాలకు వన్నె తెస్తూ విద్యార్థుల్లో మనో వికాసాన్ని నింపుతుంది. విద్యార్థుల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే ప్రార్థనా సమావేశాలు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. విద్యార్థి క్రమశిక్షణ నేర్చుకోవాలన్న పట్టుదల, ఓర్పు, అంకితభావం, మానసిక, శారీరకంగా ఉత్సాహాన్ని నింపే ప్రార్థన మొత్తంగా విద్యార్థి భవితను తీర్చిదిద్దేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని 348 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు మండలాల్లోని ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రార్థన సమయాన్ని స్పష్టమైన నియామవళితో అమలుచేస్తున్నారు. ఉదయం 9:20 గంటలకు మొదటి గంట కొట్టగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు. మరో 5 నిమిషాల్లో మోగే రెండో గంటలోపు ఆయా తరగతుల వారిగా విద్యార్థులకు ఎదురుగా ఉపాధ్యాయులు నిల్చొని ప్రార్థనకు సిద్ధమవుతారు. అనంతరం వందేమాతరం గీతంతో మొదలయ్యే ప్రార్థనలో తెలంగాణ గీతం, ప్రతిజ్ఞ నిర్వహించి నేటి ప్రశ్న, సూక్తి ద్వారా పాఠశాల దినచర్యను ప్రారంభిస్తున్నారు. ఎంతో మంది ఉన్నతికి కారణమైన సూక్తులను వల్లించి ఉపాధ్యాయులు వాటిని వివరిస్తూ వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. అనంతరం దిన పత్రికలో ఆరోజు ప్రచురితమైన ప్రముఖ కథనాలు చదివించడం, ద్వారా వారిలో సామాజిక అంశాలను తలిసేలా చేస్తుంది. ప్రార్థన ద్వారా స్ఫూర్తి నొందిన విషయాలపై విద్యార్థులు వారి అభిప్రాయాలను ఇలా వెల్లడించారు.

సమయపాలన అలవరుతుంది



– మమత, ఆదర్శ పాఠశాల విద్యార్థిని,

ప్రార్థన సమయానికి పాఠశాలలో సన్నద్ధం కావడం ద్వారా క్రమశిక్షణ అలవడేలా చేస్తుంది. ప్రణాళిక బద్ధంగా చేసే ఏపనిలోనైనా విజయం ఉందంటే అది కేవలం నిజాయతితో గల క్రమశిక్షణతోనే సాధ్యమని మా పాఠశాలలో నిర్వహించే ప్రార్థనతో తెలిసింది.

ప్రార్థనతో స్ఫూర్తి వస్తుంది



– ఎస్.నవీన్, విద్యార్థి

ఆహ్లాదకర వాతావరణంలో తోటి విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొనడం అందులో స్ఫూర్తిని నింపే జాతీయ, దేశభక్తి గీతాలు ఆలపించడం మాలో ఎంతో ఉత్తేజం వస్తుంది. విభిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, మిళితం చేసే ప్రార్థన సమయం అంటే మాకెంతో ఇష్టం.

సంక్షిప్త వార్తలు

రామన్నపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలని ఎస్సై బి.నాగన్న కోరారు. రామన్నపేటలోని క్రిష్ణవేణి టాలెంట్ పాఠశాల రూపొందించిన కాలమానిని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మణి, డైరెక్టర్లు జెల్లా వెంకటేశం,నర్సింహా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల, న్యూస్‌టుడే: దళితశక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో విశారధన్ మహారాజ్ చేపట్టిన మహా పాదయాత్ర ఈనెల 5న చిట్యాలకు చేరుకోనుందని ఆసంస్థ మండలాధ్యక్షుడు నరేష్ మహారాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పిట్టంపల్లి: కాంగ్రెస్ పార్టీ పిట్టంపల్లి శాఖ అధ్యక్షుడిగా కడారి వెంకటయ్య యాదవ్ ఎన్నికయ్యారు. గురువారం గ్రామంలో జరిగిన పార్టీ సమావేశానికి మండలశాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సింగిరెడ్డి అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మేడి యాదయ్య, ఉపేందర్, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారని వెంకట్‌రెడ్డి ప్రకటించారు.

చిట్యాల: చిట్యాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో 2018 కాలమానినిని ఎంపీపీ బట్టు అరుణ గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కుకుడాల గోవర్ధన్, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిడిపాటి నర్సింహ, బొప్పని యాదయ్య, పాల్గొన్నారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: ఉచిత ఇంగ్లీష్ వర్క్, కంప్యూటర్ శిక్షణ కోసం గ్రామీణ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని నకిరేకల్ ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, జేఆర్పీ సునంద తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అందజేసే ఈ శిక్షణకు ఈనెల 8 వరకు నల్గొండ రాంనగర్‌లోని టీటీడీసీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ మూసీరోడ్డులోని పింఛనర్ల భవన్‌లో ఈనెల 5న ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహిస్తున్నామని విశ్రాంత ఉద్యోగుల సంఘం నకిరేకల్ అధ్యక్ష, కార్యదర్శులు పి.మరియదాసు, టి.సోమయ్య తెలిపారు. ఈ శిబిరంలో హైదరాబాద్ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వైద్యులు సేవలందిస్తారని వివరించారు.

పల్లివాడ(రామన్నపేట), న్యూస్‌టుడే: రామన్నపేటలో ఈనెల 23న నిర్వహించనున్న సీపీఐ మండల సభను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ కోరారు. రామన్నపేటతో పాటు పల్లివాడ, సిరిపురం గ్రామాల్లో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదులో నాయకులు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. నాయకులు కళ్లెం రామచంద్రం, లగ్గోని యాదయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, రమేశ్ పాల్గొన్నారు.

శాపల్లి(నార్కట్‌పల్లి గ్రామీణం),న్యూస్‌టుటే: కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము గట్టుపైన బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవ కార్యక్రమానికి భక్తులు పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి లక్ష్మి నర్సింహాచార్యులు, సర్పంచి సిద్ధగోని స్వామి గౌడ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

సినిమాలు

నకిరేకల్: **వెంకటేశ్వర** - ఎంసీఏ
రామకృష్ణ - ఒక్కక్షణం
చిట్యాల: **సుజన** -ఎంసీఏ

రేపటి నుంచి ఆటల పండుగ



నకిరేకల్‌లో ప్రచారపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం, తదితరులు

నకిరేకల్, న్యూస్‌టుడే: ఆటల పండుగకు క్రీడాకారులు విచ్చేసి విజయవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్ మినీస్టేడియంలో ఈనెల 6, 7న నిర్వహించే ఆటల పండుగ ప్రచార పత్రాలను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. కమిటీ అధ్యక్షుడు బొజ్జ సుందర్ మాట్లాడుతూ స్టేడియం 12వ వార్షికోత్సవాల సందర్భంగా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి డబుల్స్ షటిల్ పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. 6న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ ఈ ఆటల పండుగను ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు యల్లస్వామి, ఎస్‌ఎం వలీ, కె.సైదులు, ఉపేందర్, వెంకన్న, వై.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కడపర్తి(నకిరేకల్), న్యూస్‌టుడే: కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు వారి ఇంటికెళ్లి చెక్కులు అందజేస్తున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. గురువారం మండలంలోని కడపర్తిలో ఏడుగురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పేదల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరూఅండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తెరాస నాయకులు పూజర్ల శంభయ్య, పల్‌రెడ్డి నర్సింహరెడ్డి, పాటి యాదగిరిరెడ్డి, పందిరి శ్రీనివాస్, జీడిపెల్లి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రూరు(నకిరేకల్), న్యూస్‌టుడే: మర్రూరులో ఆర్.జానమ్మకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును ఎమ్మెల్యే వీరేశం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి నకిరేకంటి నరేందర్, ఎంపీటీసీ సభ్యుడు బరిశెట్టి బాలరాజు, ఎల్.జానయ్య, హరీష్ పాల్గొన్నారు.

నకిరేకల్, న్యూస్‌టుడే: యోగాతో మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. నకిరేకల్‌లో ఆనందోబ్రహ్మ యోగా మండలి మార్కెట్ కేంద్రం వార్షికోత్సవంలో మాట్లాడారు. ఉచితంగా యోగా శిక్షణ అందిస్తున్న మండలిని అభినందించారు. కార్యక్రమంలో గురువులు మిర్యాల చల్మరాజు, రామలింగయ్య, గౌరయ్య, మండలి సభ్యులు పైళ్ల శశిధర్‌రెడ్డి, గంజి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో న్యాయం కావాలి

శాలిగౌరారం, న్యూస్‌టుడే: తెలంగాణలో సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో న్యాయం కావాలని టీ-మాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు మందుల విప్లవ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం టీ-మాస్ ఆవిర్భావ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీగల వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో మండల కన్వీనర్ మారోజు చంద్రమౌళి, సీపీఎం మండల కార్యదర్శి మామిడి రమేష్, గద్దపాటి అరవింద్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నకిరేకల్, న్యూస్‌టుడే: లారీ యజమానుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని నకిరేకల్ జడ్పీటీసీ సభ్యురాలు పెండెం ధనలక్ష్మి చెప్పారు. గురువారం స్థానిక లారీ కార్యాలయం వద్ద 'నకిరేకల్ పది టైర్ల లారీ యజమానుల సంఘం' నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడారు. నకిరేకల్ సర్పంచి పన్నాల రంగమ్మ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సోమా యాదగిరి, ఉపసర్పంచి మంగినపల్లి రాజు, పెట్రోలియం డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం: నకిరేకల్ పదిటైర్ల లారీ యజమానుల సంఘం నూతన అధ్యక్షుడిగా కొల్లు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొబ్బలి వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా జాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా సోమ రవిందర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి



గుడివాడ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జయమ్మ

గుడివాడ(కేతేపల్లి), న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని ఎంపీడీవో జయమ్మ పేర్కొన్నారు. గుడివాడలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన ప్రజలను అభివృద్ధి కమిటీ సభ్యులు పోషకాహారం, లింగవివక్షత, సామాజిక దురాచారాలు తదితర అంశాలపై చైతన్యం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ నఫీస్, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.యాదగిరి, సీఆర్పీలు కె.మహేందర్, ఎ.మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి మజహర్‌బాబా, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు, న్యూస్‌టుడే: గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి సర్పంచి నర్సింగు శ్రీను తెలిపారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో వార్డుసభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టంగూరును ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. అనంతరం మాజీ సర్పంచి మేడి కిష్టయ్యకు నివాళి అర్పించారు. కార్యదర్శి ఎస్‌పీ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టు(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. బుధవారం చెర్వుగట్టు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్లబావిలో రూ.5లక్షలచే నిర్మించిన సీసీరోడ్డును శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామంలో ప్రతీ వీధిలో సీసీరోడ్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచి మల్ల రమణ, బాలక్రిష్ణ, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, భిక్షం, నర్సింహ, ఖమ్మంపాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్

కాలమానిని విడుదల

చిట్యాల,న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో 2018 కాలమానిని చిట్యాలలో మండల ప్రజాప్రతినిధులు గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బట్టు అరుణ, జడ్పీటీసీ సభ్యుడు శేపూరి రవీందర్, ఎంపీడీవో జి.కాంతమ్మ, ఎంఈవో వీరమల్ల రవీందర్, పీఆర్‌టీయూ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

యువకుడి బలవన్మరణం


బాలక్రిష్ణ మృతదేహం

దుబ్బాక (రామన్నపేట), న్యూస్‌టుడే: తండ్రి మందలించంతో మనస్తాపానికి గురై గట్టు బాలక్రిష్ణ(18) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్సై సంతోష్‌సింగ్ గురువారం తెలిపారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో బాలక్రిష్ణ మేకలను మేతకు తీసుకువెళ్లకపోవటంతో తండ్రి లింగయ్య బాలక్రిష్ణను మందలించి పనినిమిత్తం బయటకు వెళ్లిపోయారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవటంతో బాలక్రిష్ణ ఇంటికి సమీపంలోని చింత చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు పనులు ముగించుకొని బుధవారం రాత్రి వచ్చి చూడగా ఇంట్లో కుమారుడు కన్పించకపోవటంతో చుట్టు పరిసరాలను పరిశీలించగా సమీపంలో చింత చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వటంతో మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం రామన్నపేట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. గురువారం తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్సై తెలిపారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

ఈదులూరు(కట్టంగూరు), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ఈదులూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు ఉమ, ఎస్‌ఎంసీ ఛైర్మన్ నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణంపై రామన్నపేటలో గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నకిరేకంటి మొగిలయ్య, ఎంపీటీసీ ఆకవరపు మధుబాబు, మండల పరిషత్తు సిబ్బంది సత్యనారాయణ, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

కట్టంగూరు, న్యూస్‌టుడే: మరుగుదొడ్డి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీపీ కొండ లింగస్వామి కోరారు. యర్సానిగూడెంలో గురువారం లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణాలను పరిశీలించారు. ఎంపీడీవో మోహన్‌రావు, సర్పంచి సుమలత, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

చిట్యాల,న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కును ఓటర్లు పవిత్రమైందిగా భావించాలని ప్రజాస్వామ్య పోరం తెలంగాణ సంస్థ కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ కోరారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఓటు విలువపై అవగాహన కల్పించడంతో పాటు ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలనలో భాగంగా గురువారం ఆయన చిట్యాలలోని తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 ఏళ్ల వయసు పూర్తైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు డి.అంజయ్య, ఎన్.శ్యాంసుందర్‌రెడ్డి, నకిరేకంటి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: సామాన్యులకు ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో పాల్గొని ప్రజలకు ఉపయోగపడే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో యువత క్రియాశీలకంగా ఉండాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ తెలిపారు. ప్రజాస్వామ్య పోరం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గురువారం నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటును ఆన్‌లైన్ విధానంలో గానీ, రెవెన్యూ అధికారుల ద్వారా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌వ మంగ, అంజయ్య, కాశయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి మాట్లాడుతున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకర్

వైకుంఠధామం.. సమస్యలకు నిలయం

✫ శ్మశాన వాటికలు లేక ఇబ్బందులు


నకిరేకల్ ఇసాయికుంట కట్ట దారిలోనే సమాధులు

నకిరేకల్, న్యూస్‌టుడే:

'నకిరేకల్‌కు సుదీర్ఘకాలం ప్రజాప్రతినిధిగా పనిచేశారు.. అందరికి తలలో నాలుకగా పేరొందారు... అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు.. ఆయన అంతిమ సంస్కారాలు చేసేందుకు శ్మశానవాటిక లేక పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబీకులు తల్లడిల్లిపోయారు. ఇక్కడ చెరువులు.. కుంటలే శ్మశానాలు. అప్పుడు అన్ని నీటితో నిండి ఉండటంతో ఆ నాయకుని భౌతికకాయాన్ని ఎక్కడ ఖననం చేయాలో తెలియక స్థానికులు, అభిమానులు అవస్థలు పడ్డారు. చివరకు ఒక కుంట ఒడ్డులో ఆరడుగుల మేర నీరు లేకుండా ఉండటంతో అంత్యక్రియలు చేశారు' ఇదీ నకిరేకల్‌లో పేదైనా.. ధనికుడైనా.. నాయకుడైనా.. కూలీ అయినా.. ఎవరైనా చివరి మజిలీ కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులు.

✫ ఒకటికాదు.. రెండు కాదు... ఏకంగా మూడు దశాబ్దాలుగా నకిరేకల్‌లో శ్మశానవాటికల సమస్య పరిష్కారం కావడం లేదు. ఎన్నికల్లో నాయకులు హామీలు ఇస్తున్నారూ కానీ నేటికి కార్యరూపం నోచుకోవడం లేదు.

✫ జన్మభూమి.. ప్రజల వద్దకు పాలన.. పల్లెబాట.. రచ్చబండ.. గ్రామజ్యోతి.. ఉపాధిహామీ ప్రణాళికలు.. గ్రామసభలు.. ఇలా ప్రభుత్వాలు చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో స్థానికులు నకిరేకల్‌లో శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు అందించారు. గ్రామసభల్లో లెక్కలేనన్ని తీర్మానాలు చేయించి ప్రభుత్వాలకు పంపించారు. అధికారులు ఇదిగో.. అదిగో అంటున్నారే తప్పా వైకుంఠధామాల నిర్మాణాలు కార్యరూపానికి నోచుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి

నకిరేకల్ చుట్టూ ఉన్న చెరువులు.. కుంటలు ఆక్రమణలకు గురవుతున్నాయి.. గజం ప్రభుత్వ స్థలం కన్పిస్తే ఆక్రమార్కులు కబ్జా చేస్తున్నారు.. తమ కబ్జాలకు రక్షణగా నిలిచేందుకు ఆ స్థలాల్లో ముందుగా దేవుని విగ్రహాలు, చిన్నచిన్న ఆలయాలు ఏర్పాటు చేస్తూ.. ప్రజల నమ్మకాలను తమ ఆక్రమణ దందాకు రక్షణగా వాడుకుంటున్నారు. స్వచ్ఛంద, ధార్మిక సంస్థలు నకిరేకల్‌లో శ్మశానవాటికలు నిర్మిస్తామని పలుమార్లు ముందుకొచ్చినా.. వాటికి అధికారులు స్థలాలు కేటాయించడం లేదు. కొందరు సేవా భావంతో ప్రస్తుతం అంత్యక్రియలు నిర్వహించే ప్రదేశాల్లో.. ఏవైనా సదుపాయాలు కల్పించేందుకు పనులు మొదలుపెట్టగానే.. కుంటలు, చెరువుల వద్ద ఆక్రమణలకు పాల్పడినవారు.. సమీప భూముల వారు అడ్డుతగులుతున్నారు.

తాత్కాలికంగా ఇలా

ప్రస్తుతం నకిరేకల్‌లో ఇసాయికుంట, మార్కెట్‌కుంట, ఎర్రకుంట, పెద్దచెరువులనే స్థానికులు శ్మశానవాటికలుగా వినియోగిస్తున్నారు. వర్షాకాలంలో వీటిల్లోకి నీరు చేరితే వాటికట్టలనే శ్మశానవాటికలుగా వినియోగిస్తున్నారు. ఎలాంటి వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నకిరేకల్‌లో హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశానవాటికలకు స్థలాలను సాధించి తదితర సదుపాయాలతో వాటిని నిర్మించే విధంగా ప్రజాప్రతినిధులు కృషిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

పదేళ్లుగా పోరాటం:



– బి.రవిశంకర్, ధర్మజాగరణ సమితి అధ్యక్షుడు, నకిరేకల్

నకిరేకల్‌లో అన్ని వసతులతో హిందూ శ్మశానవాటికను నిర్మించాలని గత పదేళ్ల నుంచి పోరాడుతున్నాను. సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాను. గ్రామసభల్లో ఈ సమస్యను విన్నవించాను. శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని పురపాలిక సమయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాం. అధికారులు స్పందించి శ్మశానవాటిక నిర్మించాలి.

రహదారిపైనే..:



– ఎం.కనకయ్య, వ్యాపారి, నకిరేకల్

ఇసాయికుంట కట్ట రహదారిపైనే మృతదేహాల దహనాలు, ఖననాలు చేస్తున్నారు. ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం గ్రామస్థులు, పాల వ్యాపారులు, విద్యార్థులు నకిరేకల్‌కు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుంది. ఈ రహదారినే శ్మశానంగా వినియోగిస్తుండటంలో ప్రయాణించేవారు ఇబ్బందులు పడుతున్నారు.

స్థలాలు కేటాయిస్తే వెంటనే నిర్మిస్తాం:

– జావీద్‌అలీ, ఇంఛార్జి నకిరేకల్ పంచాయతీ కార్యదర్శి, ఈవోపీఆర్డీ

నకిరేకల్‌లో శ్మశానవాటికల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలని రెవెన్యూశాఖకు కోరాం. ప్రత్యేక స్థలాలు కేటాయిస్తే ఉపాధిహామీ, ప్రజాప్రతినిధుల కోటా నిధుల నుంచి శ్మశాన వాటికలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

తెదేపా బలోపేతానికి కృషి

సుంకెనపల్లి(చిట్యాల), న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పార్టీ మండలాధ్యక్షుడు అరూరి సత్తయ్య కోరారు. సుంకెనపల్లిలో గురువారం జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సంసిద్ధులు కావాలని సూచించారు. గ్రామశాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాకారి మత్స్యగిరి, ఉపాధ్యక్షుడిగా కొసనం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల లింగస్వామి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉడుగు వెంకటేశం, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు జినుకల లింగస్వామి, జిల్లా కార్యదర్శి కోయగూర నర్సింహ, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ బాధ్యుడు బొడిగె విజయ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి చిన్నం శ్రీను, కార్యదర్శి కొంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.


సుంకెనపల్లిలో పార్టీ అధ్యక్షుడికి నిబంధనావళి పుస్తకాన్ని అందజేస్తున్న తెదేపా మండల నాయకులు

గోడపత్రికలు ఆవిష్కరణ

రామన్నపేట, న్యూస్‌టుడే: గజ్వేల్‌లో ఈనెల 7న నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్ష గోడపత్రికలను రామన్నపేటలో కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామన్నపేటలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ నిర్వహించనున్న ఈ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెదబోయిన మణి, రాకేశ్‌భవాని, బొడ్డుపల్లి రాములు, సతీశ్, భద్రయ్య, సోమనాథ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

అంబారిపేట(శాలిగౌరారం), న్యూస్‌టుడే: అంబారిపేటకి చెందిన చిరబోయిన మల్లయ్య పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యుడై ఉండి ఇటీవల మృతిచెందారు. కాగా పాలఉత్పత్తిదారుల సంఘం నుంచి మంజూరైన రూ.5వేల నగదును గురువారం ఆ సంఘం ఛైర్మన్ గుత్త లింగారెడ్డి మృతుని భార్య చంద్రమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సూపర్‌వైజర్ మార్కండేయ, డైరక్టర్లు తోట లింగయ్య, చామ యాదగిరిరెడ్డి, చలకాని మల్లయ్య, జగత్‌రెడ్డి, ఆంథోన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం

కేతేపల్లి, న్యూస్‌టుడే: ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించేందుకోసమే టీమాస్ ఆవిర్భవించిందని ఆ పోరం జిల్లా కన్వీనర్ నారి అయిలయ్య పేర్కొన్నారు. కేతేపల్లిలో గురువారం టీమాస్ ఆవిర్భావ సమావేశం జరిగింది. సమావేశంలో అయిలయ్య మాట్లాడారు. జిల్లా నాయకురాలు కందాల ప్రమీల, బొజ్జ చినవెంకులు, ఎల్.రాజు, సీహెచ్.లూర్దుమారయ్య, కె.లింగయ్య, సత్తయ్య, జి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

కృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

నకిరేకల్, న్యూస్‌టుడే: మంద కృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా గురువారం నకిరేకల్ ప్రధాన కూడలిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం కక్షసాధింపుతో వ్యవహరిస్తోందని నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మార్పీఎస్ పోలిట్‌బ్యూరో సభ్యుడు మాచర్ల సైదులుమాదిగ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో సమస్యలపై మాట్లాడే స్వేచ్ఛకూడా లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్, తెలంగాణ ఇంటిపార్టీ ప్రతినిధి చెరుకు లక్ష్మి, తెదేపా, సీపీఎం, భాజపా, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. **రామన్నపేట, న్యూస్‌టుడే:** కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ రామన్నపేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం రాస్తారోకో చేశారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇన్‌ఛార్జి కందుకూరి సోమన్న మాట్లాడుతూ కృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు రాస్తారోకోకు మండల తెదేపా అధ్యక్షుడు నీల యాదయ్య, మండల సీపీఐ కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు

వెంకటేశ్వరనగర్ (మాల్), న్యూస్‌టుడే: గొడుకొండ్ల జలాశయం చెంతనే ఉన్న శ్రీశబరికొండ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ భక్తులు మండలదీక్ష పూర్తి చేసుకొని గురువారం గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరియాత్రకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, స్వస్తి పుణ్యహవాచనం, అయ్యప్పలకు అష్టోతరశతనామావళి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు మల్లోజు జగదీశ్వర్, మట్ట యాదయ్యగౌడ్, అండేకార్ శేఖర్, కనిగిరి గోవర్ధన్, ఎం.శ్రీనువాన్, బాస లక్ష్మన్, కెసగోని పరమేశ్వర్ పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరణ

దేవరకొండ, న్యూస్‌టుడే: ఈనెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ టీఎస్ రాజకీయ శిక్షణ తరగతుల గోడపత్రికలను గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం అధికారి ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు నల్ల వెంకటయ్య, బి.వెంకటయ్య, ఏసయ్య, చుక్క ముత్తయ్య, చిత్రం రవి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు గగనమే..!

- ట్యాంకుల నిర్మాణంలో తీవ్ర జాప్యం
- వేధిస్తున్న కూలీల కొరత
- జులైలోపు ఇంటింటికీ తాగునీటి సరఫరా కష్టమే



కాల్యాతండా వద్ద రోడ్డు పక్కన వదిలేసిన పైపులు

డిండి, న్యూస్‌టుడే: ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రూ. కోట్లాది నిధులతో చేపట్టిన పనులు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆశించినంత చురుకుగా సాగడం లేదు. గ్రామాల్లో రహదారుల పక్కన నిర్లక్ష్యంగా పైపులు పడేశారు. యంత్రాలతో చేయాల్సిన పనులు పూర్తిచేసి, కూలీలతో చేపట్టాల్సిన పనులను వదిలేస్తున్నారు. దీంతో తుది గడువు జులై 2లోపు నిర్మాణాలు పూర్తయ్యే దాఖలాలు కన్పించడం లేదు.

డిండి మండలంలో 16 గ్రామపంచాయతీలు, 67 ఆవాస గ్రామాల్లో ఇంటింటికి శుద్ధజలం అందించడానికి ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసింది. ఆయా గ్రామాలలో మంజూరైన నిధులతో 84 కిలోమీటర్ల మేర పైపులైను, 67 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. గుత్తేదారులు ఆ పనులు పూర్తిచేయకుండా అక్కడక్కడ వదిలివేయడంతో ఏ ఒక్క ట్యాంకు నిర్మాణం పూర్తి కాలేదు. రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం ఒకేసారి జరుగుతుండటంతో కూలీల కొరత సమస్యగా మారిందని గుత్తేదారులు చెబుతున్నారు. యంత్రాలతో చేయాల్సిన పనులు చేసి మేస్త్రీలు, కూలీలతో చేయాల్సిన పనులు వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. టి.గౌరారం, డిండికి నేటికీ ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు పూర్తికాలేదు. మరికొన్ని గ్రామాలలో టెండర్లు పూర్తికాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ఆయా గ్రామాలలో పైపలను రోడ్డు పక్కన వదిలేశారు. డిండి మండల కేంద్రంలోనూ పైపులైన్, ట్యాంకులు నిర్మించలేదు.

డిండికి సందిగ్ధం

నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల సరిహద్దులోని డిండి గ్రామం చెంతనే డిండి ప్రాజెక్టు ఉంది. కానీ, తాగునీటి కష్టాలు తప్పడం లేదు. నేటికీ కృష్ణాజలాలు సరఫరా కావడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని పలు గ్రామాలలో పనులు జరుగుతుండగా.. డిండిలో మాత్రం పైపులైన్, ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు పిలవకపోవడం



గోనబోయినపల్లి వద్ద నత్తనడకన కొనసాగుతున్న నీటి సంపు నిర్మాణ పనులు

గమనార్హం. మిషన్ భగీరథ పథకం ద్వారా డిండిలో నీటి ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ ఏర్పాటుకు నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి టెండర్లు పిలుస్తారనే విషయంలో సందిగ్ధం నెలకొంది. ఈ విషయాలను పరిగణిస్తే మండలంలో గడువులోగా మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి ఇంటింటికీ తాగునీరందించటం కష్టమని నిపుణులు చెబుతున్నారు.

ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు పిలువాలి:

పోలం లక్ష్మణ్, ఉప సర్పంచి, డిండి



డిండి గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా నిర్మించే ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైపలైన్ నిర్మాణానికి టెండర్లు పిలిచి పూర్తి చేయాలి. డిండి ప్రాజెక్టులోకి ఇప్పటికీ కృష్ణాజలాలు అందడం లేదు. ప్రాజెక్టు చెంతనే ఉన్న తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి గడువులోగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

మేస్త్రీల కొరతతో ఆలస్యం:

రవీందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, డిండి



మేస్త్రీల కొరతతో మండలంలో మిషన్ భగీరథ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రామాలలో పైపులైను పనులు చివరి దశకు చేరాయి. అన్ని గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణంపూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటాం.

పరిహారం చెల్లించాలి

చందంపేట, న్యూస్‌టుడే: చదువుకున్న యువతకు ఉపాధి కరవై వలసబాట పడుతూ మృతిచెందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామావత్ జగన్‌లాల్ డిమాండ్ చేశారు. గురువారం ఎలిజర్ల సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట గ్రామానికి చెందిన ఎలిజర్ల సురేష్(26) బతుకుజీవుడా అంటూ మిర్యాలగూడ పట్టణానికి వలసవెళ్లి ఈనెల 3న రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబం రోడ్డున పడిందని పేర్కొన్నారు. యువకుడి ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆయన వెంట జిల్లా నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్, నాగేశ్వర్‌నాయక్, మండల కమిటి నాయకులు ఉన్నారు.



మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

దేవరకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలను సాధించాలని నల్గొండ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హన్మంతరావు, కళాశాల ప్రిన్సిపల్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు మందాడి నర్సిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకానికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు వచ్చి అర్ధాకలితో ఉంటున్న పేద విద్యార్థులకు స్థానిక లయన్స్‌క్లబ్ సభ్యులు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం.వి.గోనారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ టి.యాదగిరి, లయన్స్‌క్లబ్ సభ్యులు పగిడిమర్రి రఘురాములు, సముద్రాల ధనుంజయ్య, వెంకటేశ్వర్లు, నీలా బుచ్చయ్య, కళాశాల అధ్యాపకులు సైదులు, మాన్య, రాజు, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్, అధికారులు

పీఆర్టీయూ కాలమానిని ఆవిష్కరణ

చింతపల్లి, న్యూస్‌టుడే: పీఆర్టీయూ 2018 కాలమానిని, డైనందినిని గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మార్సీ భవనంలో పీఆర్టీయూ చింతపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీరామ్ రమేష్ మృతికి మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు వాలి సుధీర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శివరంగాచారి తదితరులు పాల్గొన్నారు.

అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి

పడ్మట్‌పల్లి(దేవరకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు రాగి రవీందర్, కోశాధికారి పి.లక్ష్మయ్య కోరారు. ధర్మదీక్ష విజయవంతాన్ని కోరుతూ రూపొందించిన గోడపత్రికలను గురువారం మండలంలోని పడ్మట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రెబెకా చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు, చందర్, మహమూద్, జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వరు, పొట్ట ముత్యాలు పాల్గొన్నారు.



ధర్మదీక్ష గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

దేవరకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 27, 28వ తేదీల్లో దేవరకొండ పట్టణంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలో చర్చించి తెంగాణ విద్యా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్ల బాలు, ఆకారపు నరేష్, రమావత్ లక్ష్మణ్, జి.ఆంజనేయులు, పి.వెంకటేష్ పాల్గొన్నారు.



దేవరకొండలో మహాసభల కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

చందంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులకు సరిపడా నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ముడుదండ్ల గ్రామంలో జరిగిన సీపీఐ మహాసభలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీటి సమస్య పరిష్కారం నక్కలగండి జలాశయంతో నెరవేరుతుందని తెలిపారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు తదితర హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు వెంగలయ్య, పందిరి జనార్దన్‌రెడ్డి, కలకొండ కాంతయ్య, బొడ్డుపల్లి వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఉప్పునూతల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ మహాసభలో మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

దేవరకొండ, న్యూస్‌టుడే: టమాట-8, బెండ-60, ఆలు-30, కాకర-40, క్యాబేజి-30, దొండ-40, చిక్కుడు-60, క్యారెట్-80, దోస-30, బీర-60, చామగడ్డ-40, వంకాయ-40, పచ్చిమిర్చి-40, పాలకూర-10(కట్టకు).

వెంకటేశ్వరనగర్ (మాల్), న్యూస్‌టుడే: టమాట-10, బెండ-23, వంకాయ-25, దోస-25, కాకర-30, గోకర-32, చిక్కుడు-28, బీర-20,దొండ-25, క్యారెట్-28, ఆలు-35, పచ్చిమిర్చి-30, పాలకూర-3(కట్టకు).

సినిమాలు

దేవరకొండ: **మనోజ్** - ఎంసీఏ, **వెంకటేశ్వర:** 2 కంట్రీస్
మాల్: **లక్ష్మి** -మిడిల్ క్లాస్ అబ్బాయి(ఎంసీఏ)

దేవరకొండ

ఆధార్‌తోనే ఎరువుల విక్రయం

కుర్మేడ్(చింతపల్లి), న్యూస్‌టుడే: ఎరువుల దుకాణాల యజమానులు విధిగా రైతులు ఆధార్ కార్డు తెస్తేనే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి రామలింగేశ్వరరావు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కుర్మేడ్ గ్రామంలో గల ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల యజమానులకు పలు సలహాలు, సూచనలిచ్చారు.

పడకేసిన పారిశుద్ధ్యం


చెన్నారం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చెత్త సేకరణ రిక్షాలు

కొండమల్లేపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్.. స్వచ్ఛ తెలంగాణ నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేశాయి. ఇందుకు గ్రామాల్లో అనేక పథకాలు చేపడుతున్నాయి. కానీ, ఇందుకు విరుద్ధంగా కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. రూ.వేలు వెచ్చించి కొనుగోలు చేసిన చెత్త సేకరణ రిక్షాలను నిరుపయోగంగా పడేశారు. గ్రామానికి మొత్తం ఐదు రిక్షాలు మంజూరు కాగా.. సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేక వాటిలో ఏ ఒక్కటినీ వినియోగించడం లేదు. ఉన్న ఒక్క కార్మికుడు పండుగులప్పుడు మాత్రమే శుభ్రతా కార్యక్రమాలు చేపడుతున్నారు. మురుగు కాల్వలను శుభ్రపర్చకపోవడంతో చెత్తాచెదారం చేరి పూడిపోతున్నాయి. అపరిశుభ్రం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి కనీసం ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులను నియమించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.


చెత్తాచెదారంతో పూడిపోయిన మురుగుకాల్వ

చెత్తాచెదారం పేరుకుపోయింది:

జంగటి వెంకటయ్య, చెన్నారం

ఊరికి ఒక్క పారిశుద్ధ్య కార్మికుడు ఉన్నారు. ఆరు నెలలకోసారి మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్నాం. దీంతో చెత్తాచెదారం పేరుకుంటోంది. దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నాం.

సమస్య మా దృష్టికి రాలేదు

విజయలక్ష్మి, ఎంపీడీవో, కొండమల్లేపల్లి

సమస్య మా దృష్టికి రాలేదు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శికి చెప్పి చెన్నారంలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. మురుగుకాల్వల్లోని పూడిక తొలగింపజేస్తాం.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళిక

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని, నేరస్థులను పట్టుకో


కొండమల్లేపల్లి చౌరస్తాలో సీసీ కెమెరాల ఏర్పాటుపై చర్చిస్తున్న సీఐ శివరాంరెడ్డి

వడం సులభమవుతుందని సీఐ శివరాంరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏయే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందనే విషయంపై పోలీసులు, సీసీ కెమెరాల సాంకేతిక నిపుణులతో కలిసి పలు ప్రాంతాలను సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాలుగు రోడ్ల కూడలియైన మల్లేపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అన్నారు. రూ.10లక్షలతో 40 కెమెరాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయన వెంట మల్లేపల్లి, గుడిపల్లి ఎస్సైలు కె.శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, పీసీలు హేమునాయక్, పాష, లింగయ్య తదితరులు ఉన్నారు.

ఖిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటుదాం: జడ్పీ ఛైర్మన్

దేవరకొండ, న్యూస్‌టుడే: ఖిల్లాను అభివృద్ధి పరిచి రాష్ట్రస్థాయిలో ఖ్యాతిని చాటుదామని జిల్లా పరిషత్ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం జడ్పీ నిధులు రూ.4లక్షల వ్యయంతో ఖిల్లాలో నిర్మించనున్న ఆర్చి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రేచర్ల వంశీయులు పాలించిన ఖిల్లా దుర్గాన్ని ఆనాడు మహాకవి శ్రీనాథుడు సైతం సందర్శించి అప్పటి వంశీయులను కొనియాడిన గొప్ప చరిత్ర ఉందన్నారు. భవిష్యత్తులో ఖిల్లా దుర్గం రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పొన్నెబోయిన భూదేవి, నాయకులు పున్న వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్‌గౌడ్, పులిపాటి నర్సింహ, యేలె యాదయ్య, పొన్నెబోయిన సైదులు, పగిడిమర్రి రఘురాములు, పున్న శ్రీను, గుర్రం నిరంజన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: ఆటో ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై నున్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన జింకల ఇద్దయ్య ద్విచక్ర వాహనంపై గుమ్మడవెల్లి గ్రామం నుంచి మల్లేపల్లికి వస్తుండగా స్థానిక నల్గొండ రోడ్డులో గల మసీద్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో ఇద్దయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శంకర్‌రెడ్డి తెలిపారు.


గాయపడ్డ జింకల ఇద్దయ్య

నివాళి

చింతపల్లి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ చింతపల్లి మండల శాఖ సమావేశాన్ని గురువారం మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘం మండల మహిళాధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి పోలె వెంకటయ్య, గ్యార నర్సింహ, పరమేశ్వర్, జింకల సత్యనారాయణ, యాదగిరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కేసు నమోదు

దేవరకొండ, న్యూస్‌టుడే: ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కంపౌండర్‌గా పనిచేసిన వ్యక్తిపై యువకుడు దాడి చేయడంతో గురువారం ఆ యువకునిపై దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పట్టణంలోని జ్యోతి చిన్నపిల్లల వైద్యశాలలో కంపౌండర్‌గా పనిచేస్తున్న పాలెం రమేష్ వద్దకు బుధవారం రాత్రి చికిత్స కోసం బొడ్రాయిబజార్‌కు చెందిన నాగరాజు వచ్చాడు. ఈ సమయంలో మద్యం మత్తులో నాగరాజు ఉండటంతో వైద్యం చేయలేదు. దీంతో ఎంత సేపు ఎదురుచూడాలని రమేష్‌పై నాగరాజు దాడి చేసి గాయపర్చినట్లు సీఐ రామకృష్ణ గురువారం తెలిపారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కేసులు ఎత్తివేయాలని నిరసన

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, నాయకులపై ప్రభుత్వం, పోలీసులు పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆ సంఘం మండలాధ్యక్షుడు వస్కుల వెంకటేష్ కోరారు. ఇందుకు నిరసనగా గురువారం స్థానిక చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆదిరాల రమేష్, అందుగుల వెంకటేష్, పంది శ్రీను, ఎదుళ్ల ఎల్లయ్య, వస్కుల శ్రీను, రవి, నగేష్, అమరేందర్, సురేష్, లక్ష్మయ్య, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.


కళ్లకు గంతలు కట్టుకుని కొండమల్లేపల్లి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ శ్రేణుల రాస్తారోకో

అంగడిపేటస్టేజీ(పెద్దఅడిశర్లపల్లి), న్యూస్‌టుడే: మంద కృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా పీఏపల్లి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంగడిపేట స్టేజీ వద్ద నాగార్జునసాగర్- హైదరాబాద్ రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు యర్ర యాదగిరి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏలేటి నర్సింహ, ఎం.అచ్యుత్‌కుమార్, డి.యల్లయ్య, ఆర్.వెంకటయ్య, ఎం.సాయి, ఎం.నాగరాజు, వై.సైదులు, నెల్సన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలి

దేవరకొండ, న్యూస్‌టుడే: 2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఏఐసీసీ ఎస్సీ


మాట్లాడుతున్న ఏఐసీసీ ఎస్సీసెల్ జాతీయ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్

సెల్ జాతీయ కన్వీనర్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక విష్ణు కాంప్లెక్స్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాలను వినియోగించుకొని ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. ప్రతి గ్రామంలో సంక్రాంతిలోపు బూత్ కమిటీలు ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేణుగోపాలరావు, డీసీసీ అధ్యక్షుడు బూడిద బిక్షమయ్యగౌడ్, కల్పన, కుంభం కృష్ణారెడ్డి, జగన్‌లాల్, ప్రమోద్‌కుమార్, కేతావత్ బిల్యానాయక్, వడ్త్య రమేష్, నేనావత్ కిషన్‌నాయక్, ఎం.డి.యూనుస్, గుంజ రేణుక, నియోజకవర్గంలోని మండలపార్టీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శం


పీఏపల్లి కేజీబీవీలో ఉపాధ్యాయినుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రాజమ్మ, తదితరులు

పెద్దఅడిశర్లపల్లి, న్యూస్‌టుడే: మహిళా ఉద్యమాలకు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శమని ఎంపీపీ మేడారం రాజమ్మ అన్నారు. గురువారం పీఏపల్లి కస్తూర్బా పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎ.వేమారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వై.శ్రీనివాస్, సీహెచ్.వెంకటయ్య, ఉపాధ్యక్షురాలు ఇ.వెంకటమ్మ, ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారి ఎన్.సుజాత, బి.జైపాల్, పి.వెంకటేశ్వర్లు, సునంద తదితరులు పాల్గొన్నారు.

చందంపేట, న్యూస్‌టుడే: భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే ఆశయ సాధన కోసం విద్యార్థినులు కృషిచేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు అన్నారు. గురువారం కస్తూరిబా పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని ఆ సంఘం ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, చందంపేట మండల శాఖ అధ్యక్షుడు, కార్యదర్శి పల్లా మధుసూదన్‌రెడ్డి, లింగంపల్లి మధు, మోహన్‌బాబు, నీలాంబరి, విక్టోరియా పాల్గొన్నారు.

దేవరకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే ఆశయ సాధ



దేవరకొండ కస్తూర్బా పాఠశాలలో సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు

నకు కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు అన్నారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.సత్యనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీను, జి.వెంకట్, కోశాధికారి పి.గోవర్ధన్‌రావు, ఉపాధ్యాయులు పొట్ట రాములు, శ్రీదేవి, డి.శ్రీనివాస్, పి.శేఖర్, ఎన్.అరుణ పాల్గొన్నారు.